వరుసగా నాలుగో ఏడాది.. ...రెండో విడత
వైఎస్సార్ రైతు భరోసా
-PM KISAN
నేడు రెండో విడతగా పంట కోతకు,
రబీ అవసరాలకు
ఒక్కొక్కరికి రూ. 4,000 ల చొప్పున
50.92 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో
రూ. 2,096.04 కోట్లను నంద్యాల జిల్లా
ఆళ్ళగడ్డలో బటన్ నొక్కి నేరుగా జమ చేయనున్న
గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వరుసగా నాలుగో ఏడాది.. ...రెండో విడత
వైఎస్సార్ రైతు భరోసా
-PM KISAN
నేడు అందిస్తున్న సాయం
రూ. 2,096.04 కోట్లతో కలిపి
ఈ మూడేళ్ల నాలుగు నెలల్లో జగనన్న ప్రభుత్వం
రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం
"వైఎస్సార్ రైతు భరోసా" సాయం మాత్రమే
రూ. 25,971.33 కోట్లు..

epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం : fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
17-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 257, పేజీలు : 10+4 వెల : 6.50

" రైతు కష్టం తెలిసిన మీ బిడ్డగా ఈ మూడేళ్ళలో ప్రతి అడుగు రైతన్నలకు తోడుగా వారిని ఆదుకునే దిశగా వేయడం జరిగింది.. గతంలో ఎన్నడూ జరగని విధంగా ఆలోచనలు చేశాం.. చరిత్రను మార్చే విధంగా విప్లవాత్మక మార్పులు గ్రామ స్థాయిలోనే తెచ్చి గొప్ప పథకాలకు శ్రీకారం చుట్టాం.. క్రమం తప్పకుండా క్యాలెండర్ ఇచ్చి, క్యాలెండర్‌లో నెల చెప్పి ఖచ్చితంగా, క్రమం తప్పకుండా పథకాలు అమలు చేస్తూ అందులో భాగంగా నేడు "వైఎస్సార్ రైతు భరోసా - పిఎమ్ కిసాన్" రెండో విడత అమలు చేస్తున్నామని సగర్వంగా మీ బిడ్డగా తెలియజేస్తున్నాను"..

- మీ ముఖ్యమంత్రి
వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
**శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి**

## వరుసగా నాలుగో ఏడాది..
## రెండో విడతగా...

# వైఎస్సార్ రైతు భరోసా
## -PM KISAN

ప్రతి ఏటా 3 విడతల్లో రూ.13,500 ల రైతు భరోసా సాయం.. నాలుగో ఏడాది మొదటి విడతగా ఈ మే నెలలో ఖరీఫ్ కు ముందే రైతన్నలకు ఒక్కొక్కరికి రూ.7,500 ల చొప్పున ఇప్పటికే అందజేశాం..

నేడు రెండో విడతగా పంట కోతకు, రబీ అవసరాలకు ఒక్కొక్కరికి మరో రూ. 4,000 ల చొప్పున 50.92 లక్షల మంది రైతన్నల ఖాతాల్లో రూ. 2,096.04 కోట్లను నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డలో బటన్ నొక్కి నేరుగా జమ చేయనున్న గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

వచ్చే సంక్రాంతి రోజుల్లో ప్రతి రైతన్నకూ ఇక మూడో విడతగా మరో రూ. 2,000 అందించనున్న జగనన్న ప్రభుత్వం..

దేశంలో ఎక్కడా లేని విధంగా సొంత భూమి సాగు చేసుకుంటున్న రైతన్నలతో పాటు ఎస్.సి, ఎస్.టి, బి.సి, మైనారిటీ కౌలు రైతులు, RoFR (అటవీ), దేవాదాయ భూములు సాగు చేసుకుంటున్న రైతన్నలకు కూడా "వైఎస్సార్ రైతు భరోసా" క్రింద ఏటా రూ.13,500 రైతు భరోసా సాయం అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మనదే.. ప్రతి ఏటా 50 లక్షలకు పైగా రైతన్నలకు ప్రతి ఏటా సుమారు రూ.7,000 కోట్లు రైతు భరోసా సాయంగా అందిస్తున్నాం..

ఇప్పుడు అందిస్తున్న సాయం రూ. 2,096.04 కోట్లతో కలిపి ఈ మూడేళ్ల నాలుగు నెలల్లో జగనన్న ప్రభుత్వం రైతన్నలకు అందించిన మొత్తంలో కేవలం "వైఎస్సార్ రైతు భరోసా" సాయం మాత్రమే రూ. 25,971.33 కోట్లు..



### చెప్పిన దాని కన్నా ముందుగా.. మాట ఇచ్చిన దానికన్నా మిన్నగా రైతన్నలకు సాయం..

మ్యానిఫెస్టోలో చెప్పింది - ఏటా రూ. 12,500 X 4సం॥ = రూ. 50,000
జగనన్న ప్రభుత్వం ఇస్తున్నది - ఏటా రూ. 13,500 X 5సం॥ = రూ. 67,500
రైతన్నకు చెప్పినదాని కన్నా మిన్నగా అదనంగా అందిస్తున్న మొత్తం రూ.17,500

### రైతు భరోసా క్రింద అర్హులైన ప్రతి రైతు కుటుంబానికి ఏడాదికి అందిస్తున్న రైతు భరోసా సాయం రూ.13,500...

| | |
|---|---|
| మొదటి విడత | ఖరీఫ్ పంట వేసే ముందు మే నెలలో రూ. 7,500 |
| రెండవ విడత | అక్టోబర్ నెలలో ఖరీఫ్ పంట కోత సమయంలోనూ, ఇంకా రబీ అవసరాల కోసం రూ. 4,000 |
| మూడవ విడత | ధాన్యం ఇంటికి చేరే సంక్రాంతి వేళ, జనవరి నెలలో రూ. 2,000 |

### ఇది జగనన్న ప్రభుత్వం నేటి వరకు రైతన్నలకు అందించిన సాయం...

| పథకం | రైతుల సంఖ్య ( లక్షల్లో) | ఆర్థిక సాయం ( రూ. కోట్లలో) |
|---|---|---|
| వైఎస్సార్ రైతు భరోసా | 52.38 | 25,971.33 |
| వైఎస్సార్ ఉచిత పంటల బీమా | 44.28 | 6,684.84 |
| ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ | 20.85 | 1,795.40 |
| ధాన్యం కొనుగోలు (నేటి వరకు) | | 45,899.63 |
| ఇతర పంటల కొనుగోలు (నేటి వరకు) | | 7,156.00 |
| ఉచిత వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ | | 27,000.00 |
| ఆక్వా రైతులకు విద్యుత్ సబ్సిడీ | | 2,500.00 |
| పగటి పూట 9 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించేందుకు ఫీడర్ల సామర్థ్యం పెంపుకు.. | | 1,700.00 |
| శనగ రైతులకు బోనస్ | | 300.00 |
| సూక్ష్మ సేద్యం, పండ్ల తోటల అభివృద్ధి | 13.58 | 1,264.24 |
| ఆయిల్ పామ్ రైతులకు సబ్సిడీ | 0.32 | 85.47 |
| వైఎస్సార్ యంత్ర సేవా పథకం | | 690.87 |
| విత్తన సబ్సిడీ | | 1,008.33 |
| వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు (మనం చెల్లించిన గత ప్రభుత్వ బకాయిలతో సహా ) | 65.65 | 1,282.11 |
| మనం చెల్లించిన గత ప్రభుత్వ ధాన్యం సేకరణ బకాయిలు | | 960.00 |
| గత ప్రభుత్వ కరెంటు బకాయిలు (మనం మన మీద వేసుకున్నది) | | 8,845.00 |
| గత ప్రభుత్వం చెల్లించాల్సిన విత్తన బకాయిలు (మనం చెల్లించింది) | | 384.00 |
| మొత్తం సాయం | | 1,33,526.92 |

### వర్గాల వారీగా "వైఎస్సార్ రైతు భరోసా" సాయం

| కేటగిరి | లబ్ధిదారులు | ఆర్థిక సాయం (రూ. కోట్లలో) |
|---|---|---|
| బి.సి | 24,61,000 | 12,113.11 |
| ఎస్.సి | 5,23,000 | 2,653.04 |
| ఎస్.టి | 3,92,000 | 1,771.13 |
| మైనార్టీలు | 60,000 | 320.68 |
| కాపు | 7,85,700 | 3,793.44 |
| ఇతరులు | 10,16,300 | 5,319.93 |
| మొత్తం | 52,38,000 | 25,971.33 |




**గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ పథకాల ద్వారా ఈ మూడేళ్ల నాలుగు నెలల్లో రైతన్నలకు జగనన్న ప్రభుత్వం చేకూర్చిన లబ్ధి దాదాపు రూ. 1,33,526.92 కోట్లు**

# తేడా గమనించండి..!!

## గతంలో ..

1. వేళాపాళ లేకుండా రైతులకు విద్యుత్ సరఫరా, నాణ్యత లోపం కారణంగా ట్రాన్స్ ఫార్మర్ లు కాలిన పరిస్థితి...
2. అరకొరగా విత్తనాలు, ఎరువుల పంపిణీ.. మార్కెట్ యార్డుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా, రోజుల తరబడి పడిగాపులు కాసినా సకాలంలో అందని దుస్థితి..
3. గతంలో బీమా క్లెయిమ్ లు ఎప్పుడొస్తాయో, ఎంతొస్తాయో, ఎంతమందికొస్తాయో కూడా తెలియని అయోమయ పరిస్థితి..!
4. గత ప్రభుత్వంలో అశాస్త్రీయంగా పంట నష్టాల అంచనా.. అయిన వారికే పరిహారం.. రైతన్నలు క్షేత్ర స్థాయి ఉద్యోగుల చుట్టూ తిరిగి ఏళ్ల తరబడి ఎదురుచూసినా నష్ట పరిహారం అందుతుందో లేదో తెలియని దుస్థితి.. అరకొరగా అందే ఆ పరిహారానికి కూడా మధ్యవర్తులు, దళారులకు లంచాలు ఇవ్వాల్సిన పరిస్థితి.. 2017-18, 2018-19 నాటికి ఎగ్గొట్టిన ఇన్‌పుట్ సబ్సిడీ సొమ్ము రూ. 2, 558.07 కోట్లు.. సున్నా వడ్డీ పంట రుణాల బకాయిలు రూ.1,282 కోట్లు, ధాన్యం సేకరణ బకాయిలు రూ. 960 కోట్లు, విద్యుత్ బకాయిలు రూ. 8,845 కోట్లు, విత్తన బకాయిలు రూ. 384 కోట్లు
5. ఏడాది పొడవునా కరవు.. ఐదేళ్లలో 1,623 కరవు మండలాల ప్రకటన..
6. రైతులకు గిట్టుబాటు కల్పించాలనే ఆలోచన లేదు. మార్కెట్ లో ధరలు పడిపోతే కనీసం పట్టించుకున్న నాథుడే లేడు.. అరకొరగా పంటలకు మద్దతు ధరలు ప్రకటించినా సరిగా అమలు చేసిన పాపాన పోలేదు..

## మరి మన జగనన్న ప్రభుత్వంలో..

1. మన ప్రభుత్వంలో ఉచితంగా పగటి పూటే 9 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా..
2. వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతన్నకు గ్రామంలోనే గడప వద్దనే నకిలీలకు తావులేకుండా ప్రభుత్వంచే ధృవీకరించిన నాణ్యమైన విత్తనాలు, నాణ్యమైన ఎరువులు, పురుగు మందుల పంపిణీ.. రైతన్నకు ప్రతి అడుగులోనూ తోడుగా విత్తనం నుండి పంట విక్రయం వరకు మన గ్రామంలోనే..
3. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతన్నలపై ఒక్క రూపాయి కూడా ఆర్థిక భారం లేకుండా పూర్తి ప్రీమియం బాధ్యతను జగనన్న ప్రభుత్వమే తీసుకుని.. సాగు చేసిన ప్రతి ఎకరాన్ని ఈ క్రాప్ లో నమోదు చేయించి.. బీమా పరిహారపు సొమ్ము కూడా పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే చెల్లిస్తూ వైఎస్సార్ ఉచిత పంటల బీమా ద్వారా ఒక సీజన్ పరిహారం మరుసటి ఏడాది అదే సీజన్ రాక ముందే క్రమం తప్పకుండా చెల్లిస్తున్న మన జగనన్న ప్రభుత్వం..
4. మరి, మనందరి జగనన్న ప్రభుత్వంలో మన గ్రామంలోనే మన ఆర్బీకేల ద్వారానే పంట వేసినప్పుడే ఈ-క్రాప్‌లో నమోదు చేయించి శాస్త్రీయంగా, అర్హులెవ్వరూ మిగిలిపోకుండా పంట నష్టాల అంచనా.. పారదర్శకతకు పెద్ద పీట వేస్తూ ఆర్బీకేలలో అర్హుల జాబితా ప్రదర్శించి మరీ ఏ సీజన్‌లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే ఇన్‌పుట్ సబ్సిడీ అందిస్తున్నాం..
5. ఏడాది పొడవునా వర్షాలు.. సమృద్ధిగా పంటలు.. ఒక్క కరవు మండలం ప్రకటించే పరిస్థితి కూడా రాలేదు దేవుడి దయతో..
6. మరి జగనన్న ప్రభుత్వంలో పసుపు, మిర్చి, ఉల్లి, అరటి, బత్తాయి, 5 రకాల చిరుధాన్యాలతో సహా 26 పంటలకు పంట వేసినప్పుడే మద్దతు ధరల ప్రకటన.. మార్కెట్ లో పోటీ పెంచి, రైతులకు కనీస గిట్టుబాగు ధర కల్పించేలా, ఆర్బీకేల ద్వారా కనీస గిట్టుబాటు ధరకు పంటల కొనుగోలు చేసేందుకు చర్యలు.. రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు..

**శ్రీ కాకాణి గోవర్ధన రెడ్డి,** వ్యవసాయ, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, మార్కెటింగ్ శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి గారు 17 అక్టోబర్, 2022 నాడు ఉదయం 11 గంటలకు వైఎస్సార్ రైతు భరోసా-PM Kisan క్రింద రైతన్నల ఖాతాల్లో లబ్ధి జమ చేసే కార్యక్రమాన్ని నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాన్ని అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు.

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

17-10-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 257, పేజీలు : 10+4 వెల : 6.50

విజిలెన్స్ కేసులో పంజాబ్ మాజీ మంత్రి అరెస్టు 5లో

కరోనా వ్యాక్సిన్ నిధులు 85 శాతం వెనక్కి?

# విశాఖే పాలనా రాజధాని!



## ఉత్తరాంధ్రప్రజల సంకల్పం అది

### చంద్రబాబు, పవన్ ఏంచేసినా ఇది తథ్యం: మంత్రి బొత్స

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** విశాఖకు పరిపాలనా రాజధాని రావాలన్న కాంక్ష ఉత్తరాంధ్ర ప్రజల్లో బలంగా ఉందని ఏపి విద్యా శాఖ మంత్రి బొత్స సత్యన్నారాయణ అన్నారు. ఈ విషయంపై విశాఖ నగరంలో ఇంటింటికి వెళ్లి ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలన్నారు. మంత్రి బొత్స సత్యనారాయణ ఆదివారం మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, పవన్ కల్యాణ్, ఇతర పార్టీలు కొన్ని డ్రామాలాడినా విశాఖకు పరిపాలనా రాజధానిగా వచ్చి తీరుతుందన్నారు. శాసన రాజధానిగా అమరావతి కొనసాగుతుందన్నారు. గత ప్రభుత్వం అమరావతి పేరుతో రూ.లక్షల కోట్లు దోచుకుందన్నారు. కనీసం సరైన రోడ్లువేయలేక పోయిందన్నారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అమరావతి అభివృద్ధిపై దృష్టి పెడుతూనే పరిపాలన వికేంద్రీకరణ చేపట్టిందన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ముసుగులో ఉన్న చంద్రబాబు బినామీలు కావాలనే ఈ విషయంలో రగడను సృష్టిస్తున్నారన్నారు. విశాఖలో కార్యనిర్వాహక వ్యవస్థరావాలని అక్కడి ప్రజలు ఆశపడుతున్నారన్నారు. అందుకే జోరు వానలో సైతం విశాఖ ప్రజా గర్జన విజయవంతంగా సాగిందన్నారు. విశాఖకు పరిపాలనా రాజధాని వస్తుంటే టిడిపి, జనసేన అడ్డుకుంటున్నాయని విమర్శించారు. 3రాజధానుల అంశంపై ఆ రెండు పార్టీలకు ఉన్న అభ్యంతరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. జనసేన అసలు ఓ రాజకీయ పార్టీనే కాదన్న బొత్స ఓ వ్యక్తి పెట్టుకున్న సంస్థ అన్నారు. రాజధానికి విశాఖ దోహదపడుతుందని తెలిసి కూడా విషం కక్కుతున్నారని, ప్రతిపక్ష పార్టీల ఆంక్షలు నెరవేరవన్నారు. విశాఖకు రాజధాని వచ్చి తీరడం ఖాయమని స్పష్టం చేశారు. అభివృద్ధి వికేంద్రీకరణను జనసేన నేత ఎందుకు అడ్డుకుంటున్నారని ప్రశ్నించారు. విశాఖలో ప్రశాంత వాతావరణంలో ప్రజలు తమకు పరిపాలనా రాజధాని కావాలని సృష్టిస్తే ఎందుకు జనసేన కార్యకర్తలతో హింసాత్మక వాతావరణాన్ని పవన్ కల్యాణ్ సృష్టించాడన్నారు. విశాఖలో ఇవ్వాళ కూడా పవన్ నాటకాలాడుతున్నాడన్నారు. రౌడీ మూకలను తీసుకుని వచ్చిన జనసేన ముసుగులో మంత్రులపై దాడులు చేయించాడన్నారు. ఉత్తరాంధ్ర ప్రజలు ఆయనను క్షమించరన్నారు. గాజువాకల పరాభవాన్ని జనసేన నేత పవన్ కల్యాణ్ గుర్తుంచుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర వ్యతిరేక వైఖరిని మానుకోవాలన్నారు. ఉత్తరాంధ్ర రాజధానిపై చంద్రబాబు కపటోపాయంతో రౌండ్ టెబుల్ సమావేశం నిర్వహించి భంగపడ్డారన్నారు. చంద్రబాబు కనుసన్నల్లో పవన్ నడుస్తున్నాడన్నారు.



# ఆస్పత్రుల్లో ప్రత్యేక వైద్యులు

## స్పెషలిస్టు డాక్టర్ల నియామకానికి మూడోవారంలో ఇంటర్వ్యూలు

### నాలుగోవారం 'ఫ్యామిలీ డాక్టర్'అమలు: సిఎం జగన్

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాలు, నగరాల వరకు అన్ని స్థాయిల ఆస్పత్రుల్లో ప్రత్యేక నైపుణ్యతగలిగిన వైద్యాధికారులను నియమిస్తున్నట్లు సీఎం జగన్మోహనరెడ్డి తెలిపారు. అందుకు వీలుగా ఈనెల మూడవ వారం నుంచి వాక్-ఇన్ ఇంటర్వ్యూ పద్ధతిలో వైద్యులను నియమిస్తున్నట్లు వెల్లడించారు. ఈ విధంగా 500మందికిపైగా నిపుణతగల శాశ్వత, ఒప్పంద పద్ధతుల్లో తీసుకుంటామన్నారు. నియామకానికి గరిష్ట వయో పరిమితిని 70యేళ్ళకు పెంచినట్లు తెలిపారు. వైద్యులను అవసరతను బట్టి పదవి విరమణ చేసిన వైద్యులను నియమిస్తామన్నారు. వారికి నెలకు రూ.1.30లక్షల నుంచి రూ.1.60లక్షల వరకు వేతనాలను అందిస్తామన్నారు. ఇప్పటి వరకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ మూడేళ్ల వ్యవధి 40,676 మంది వైద్యసంబంధిత సిబ్బందిని నియమించామన్నారు. ఏపీ సమాచార శాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి వైద్యఆరోగ్య వ్యవస్థపటిష్టంగా ఉండాలని సీఎం జగన్ ఆశిస్తున్నారు. అందుకు అనుగుణంగా ఆయన ముందుగా ఆయా ఆస్పత్రుల్లో నిపుణతలు గల వైద్యులు, ఆరోగ్యసిబ్బంది అందుబాటులో ఉండాలని ఏపీ కుటుంబ ఆరోగ్య, వైద్యం, వైద్యవిధానపరిషత్ శాఖలను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయాశాఖల అధికారులకు ఆదేశాలు జారీచేస్తూ డైరెక్టరేట్ ఆఫ్ మెడి ≫2

# అది జనసేన కాదు..బాబుసేన



## 3 రాజధానులు మా విధానం.. 3 పెళ్లిళ్లు పవన్ విధానం

### పవన్ విశాఖలో ఉన్నంతవరకు మహిళలు బయటకు రావొద్దు

### రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్

**విశాఖపట్నం(అల్లిపురం), అక్టోబరు 16, ప్రభాతవార్త:** మూడు రాజధానులకు మద్దతుగా జేఏసీ చేపట్టిన విశాఖ గర్జన ఉద్యమాన్ని తప్పుదోవ పట్టించేందుకే వవన్ విశాఖ వస్తున్నాని నాలుగు రోజుల కిందటే చెప్పానని, చెప్పిన విధంగానే పవన్‌కళ్యాణ్ విశాఖలో దిగగానే ఆ పార్టీకి చెందిన సైకోలు తమ పార్టీ నేతలపై దాడులకు దిగారు. చంద్రబాబు బాణీ వినిపించడానికే జనవాణి పేరుతో వవన్ విశాఖ వచ్చాడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని గడాఫీతో పోల్చడానికి అమర్నాధ్ తీవ్రంగా తప్పు పట్టారు ఖండించారు. బాబు కోసం ఏర్పడిన పార్టీ జనసేన ప్యాకేటీ స్టార్ అనే పదానికి అర్ధం ఏమిటో విశాఖ ప్రజలకు వవన్‌కళ్యాణ్ బాగా అర్ధం అయ్యేలా చెప్పాడు. శనివారం ఉత్తరాంధ్ర జేఏసీ సభ ఉంది అనగానే ఆ సభను పక్కదోవ పట్టించడానికే ఉదయం సభ అంటే సాయంత్రం నేను డైవర్ట్ చేస్తాను అని చంద్రబాబు తరపున పవన్‌కళ్యాణ్ రెడీ అయ్యాడు తన విశాఖ పర్యటనను మూడు నెలల క్రితమే నిర్ణయించుకున్నానని ఈ రోజు అతను చెప్పటం సిగ్గుచేటు చంద్రబాబు చేత చంద్రబాబు వల్ల చంద్రబాబుకోసం ఏర్పడిన పార్టీ జనసేన దీనికి బాబు సేన ని పేరు పెడితే బాగుంటుందని అమర్‌నాథ్ అన్నారు. బాబు ఇచ్చిన ప్యాకేజీలతో ఉత్తరాంధ్రపై గంజాయి ముద్ర ఉత్తరాంధ్రాకు చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్ని మంత్రుల్ని ఈనాడు పత్రిక టార్గెట్ చేయడం ఉత్తరాంధ్రలో ప్రైవేటు వ్యక్తుల భూముల వ్యవహారాన్ని ప్రభుత్వం మీద నెట్టడానికి టీడీపీ, దాని మీడియా దానితో పాటు జనసేన ఇతర పార్టీలు ప్రయత్నం చేయడం ఇదంతా ఒక పథకం ప్రకారం జరిగింది. ప్రత్యేకించి స్పీకర్ తమ్మినేని సీతారాం మీద మంత్రి ధర్మాన మీద, నామీద, టీడీపీ వ్యక్తిగతంగా దాడి చేసి వ్యక్తిత్వ వాహనానికి దిగారు. చివరికి ప్రాంతం మీద కూడా చెడు ముద్ర వేసి దీన్ని ఒక గంజాయి సాగు ప్రాంతంగా మాట్లాడటానికి కూడా పవన్‌కళ్యాణ్ రెడీ అయ్యాడు కారణం ఏమిటి ప్యాకేజీ మూడు రోజుల ప్యాకేజీ డైవర్ట్ చేయడానికి ప్యాకేజీ చంద్రబాబు నాయుడుతో కుదుర్చుకున్న ప్యాకేజీ ఇదంతా ఎందుకు జరుగుతోందంటే ఇందతా ఉత్తరాంధ్ర ఉద్యమం డీసెంట్రలైజేషన్‌కు మద్దతుగా వారి ఆత్మాభిమాన పోరాటంగా జరగడం ఎట్టిపరిస్థితిలో చంద్రబాబుకు, రామోజీకి ఎల్లో మీడియాకు నచ్చటం లేదు. వారు కోరుకున్న వారు కలలుగన్న ప్రాంతంలో మాత్రమే వారు కోరుకున్న ప్రాంతంలో మాత్రమే.. అది కూడా వారు కోరుకున్న భూముల్లో మాత్రమే ఉండాలన్నది వారి తంత్రం కుతంత్రం రాజు మారినప్పుడల్లా రాజధాని మారటాన్ని పవన్‌కళ్యాణ్ అనుమతించడం మరి రాష్ట్ర విభజన జరుగుతుంటే ఎక్కడ దాక్కున్నాడు, ఎవరికి మద్దతు ఇచ్చాడు, తెలంగాణ ఏర్పడాలని ఎందుకు కోరుకున్నాడు. ఇంతకన్నా ఎప్పుడైనా సామాజిక న్యాయం జరిగిందా అని ప్రశ్నించారు. కులాలు మేలు కోసం పెట్టిన కార్పొరేషన్ల వల్ల మేలు జరగలేదని పవన్‌కళ్యాణ్ మాట్లాడాడు కులాలకు ఇంతకంటే ఎక్కువగా ఏ ప్రభుత్వంలో అయినా సామాజిక న్యాయం జరిగిందా దాదాపు 1.8లక్షల కోట్లు నేరుగా వారి ఖాతాల్లో మూడున్నరేళ్ళలోనే వేసి ఈ సామాజిక వర్గాలుకు మేలు చేశాం ఇలాంటివి పసుపు కళ్ళజోడు పెట్టుకుని ఎన్టీఆర్ భన్ స్క్రిప్ట్‌తో మాట్లాడితే పవన్‌కు కనిపించవు డ్వాక్రా గ్రూపుల్లో దాదాపు 1కోటి మందికి మేలు చేస్తూ రూ. 25.517 కోట్లు వారికి ఇప్పటికే 2 విడతలు చెల్లించిన ప్రభుత్వం గురించి ఒక్క మాట మాట్లాడరు. 13 జిల్లాలు 26 జిల్లాలు కావటం వికేంద్రీకరణ కాదా అన్ని కులాలకూ ప్రధానంగా ఎసీ ్ర, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇస్తూ ఆలయ బోర్డుల్లో నామినేటెడ్ పదవుల్లో సగం వారికి అందులోనూ సగం మహిళలకు కేటాయించడం సామాజిక న్యాయం కాదా రెవెన్యూ డివిజన్లు పెరగడం సామాజిక న్యాయం కాదా అని ప్రశ్నించారు. మంత్రులపై రాళ్ళు వేసిన వారిని అరెస్టు చేస్తే తప్పా పవన్‌కళ్యాణ్ మద్దతు మీడియా ఎల్లో మీడియా బాబు మీడియా...ఎం చెప్పింది జనసేన వారే దాడి చేశారని చెప్పింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుండాలు అంటారు ఎవరైనా పవన్‌కళ్యాణ్ పై దాడి చేశారా, లేదా ఒకపక్క బీజేపీతో కాపురం చేస్తూ వారు అమ్మేస్తున్న విశాఖ స్టీల్ ప్లాంట్, బాబు తన పార్ట్‌నర్‌గా ఉండి అమ్మేసిన ప్రత్యేక హోదా విశాఖ రైల్వేజోన్...ఇవన్నీ ఈరోజున పవన్‌కళ్యాణ్‌కు గుర్తుకు వచ్చాయి..క్రిమినల్స్ రాజకీయాల్లో ఉండకూడదు అన్నది కరెక్టు తుపాకితో కాల్చాలన్న కోరికా ఉన్నవాడిని ప్రతి ప్రెస్‌మీట్‌లోనూ బెదరించేవాడిని సోషల్ ఎలిమెంట్ అంటారా యాంటీ సోషల్ ఎలిమెంట్ అంటారా జనసేన కార్యకర్తలు హత్యాయత్నం చేసిన విషయాన్ని ఎల్లో మీడియానే నిన్న వీరగాధ అన్నట్లు చూపింది. అది నిజం అయినప్పుడు ...307 సెక్షన్ కింద పోలీసులు కేసులు పెట్టకపోతే శాలువాలు కప్పి సన్మానాలు చేస్తారా అని ఎద్దేవా చేశారు. 2నెలల కిందట వాణి మొదలుపట్టి 3నెలల కిందట టికెట్ బుక్ చేసుకున్నావా అని ప్రశ్నించారు. పవన్‌కళ్యాణ్ విజ్ఞత కలిగిన నాయకుడే అయిఉంటే శనివారం ఎయిర్‌పోర్టులో జరిగిన ఘటనకు తమ కార్యకర్తలు నాయకులు బాధ్యులు అని హుందాగా ఒప్పుకునే వారు పవన్ కు ఆ హుందాతనం లేకకపోగా, ఆ దాడులు తమకు తామే చేయించుకున్నామని మాపై ఆరోపణలు చేయడం శోచనీయం పవన్ దత్త తండ్రి చంద్రబాబు కూడా ఎయిర్ పోర్టులో జరిగిన ఘటనను ఖండించాల్సింది పోయి...దాడికి పాల్పడిన వారిపై కేసులు పెట్టడాన్ని తప్పుపట్టడం ఆయన దిగజారుడుతనానికి నిదర్శనం తాను విశాఖ పర్యటన కార్యక్రమాన్ని మూడు నెలల కిందటే ఖరారు చేసుకున్నానని పవన్‌కళ్యాణ్ చెప్పడం హాస్యాస్పందంగా ఉందన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణకు మరో స్వాతంత్ర్య ఉద్యమం



## మూడో రోజు సిపిఐ సభలో దీపాంకర్ భట్టాచార్య

**విజయవాడ,అక్టోబరు16,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలో మతత్వశక్తుల పాలనలో ప్రజల హక్కులు కాల రాయబడుతున్నాయని సిపిఐఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య వ్యాఖ్యానించారు. ప్రజా కంటక మతోన్మాద శక్తుల నుంచి రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు మరో స్వాతంత్ర్య ఉద్యమం అవసరమన్నారు. ఇందుకు వామపక్ష ప్రజాతంత్ర పార్టీల సంఘటితం కావాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ 24వ జాతీయ మహసభలు విజయవాడలో జరుగుతున్నాయి. ఈ సభల ప్రతినిధుల సభ గురుదాస్ గుప్తా(ఎస్ఎస్ కన్వెషన్‌సెంటరు) లో జరుగుతుంది. సభలో అంతర్భాగంగా వామ ప్రజాతంత్ర ఉద్యమాలు, చారిత్రక పరిణామాలు, వర్తమాన రాజకీయాలు, భవిష్యత్తు, పెట్టుబడిదారి సంస్థల అధిపత్య వైఖరి తదితరంశాలపై కీలకంగా చర్చలు సాగుతున్నాయి. ఇప్పటికే సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అధికారమే లక్ష్యంగా ప్రజల్లో వర్గ వైష్యమాలు సృష్టిస్తున్న కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపికి వ్యతిరేకంగా పెద్దఎత్తున ఐక్యపోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతినిధులసభ ప్రారంభకార్యక్రమంలో పాల్గొన్న సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారామ్ ఏచూరి మోడీ ప్రభుత్వంలో దేశం ఎదుర్కొంటున్న సవాళ్ళను అధిగమించాలంటే వామపక్షాల ఐక్యత బలోపేతం చేయడంతో పాటు మరింత సంఘటితం కావాలని పిలుపునిచ్చారు. ఆదివారం మహా సభలు మూడవ రోజుకు చేరుకున్నాయి. సభలో సిపిఐఎంఎల్ లిబరేషన్ జాతీయ ప్రధానకార్యదర్శి దీపాంకర్ భట్టాచార్య ఉద్వేగభరితంగా ప్రసంగిస్తూ భారతీయజనతాపార్టీ, ఆ పార్టీని అనుసరిస్తున్న లౌకకవాద వ్యతిరేక శక్తులను వ్యతిరేకంగా గట్టి ప్రతిఘటన అవసరమన్నారు. దీనికి కమ్యూనిస్టులే నాయకత్వం వహించి ప్రజా పోరాటాలను నిర్మించాలన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం అనుసరిస్తున్న విధానాలపై కమ్యూనిస్టులు తమ శక్తియుక్తులను అన్నింటిని వినియోగించి ఐక్యంగా పోరాటం చేయాలన్నారు. భగత్‌సింగ్, అంబేద్కర్, జ్యోతిరావు పూలే, పెరియార్ రామస్వామి తదితరుల కలలను నిజం చేసేందుకు ప్రజాస్వామ్య పునాదులను మరింత పటిష్టంగా పునర్నిర్మించుకోవాల్సిన ≫2

# విశాఖలో టెన్షన్..టెన్షన్



ఆదివారం విశాఖలో పవన్ కల్యాణ్‌కు నోటీసులు అందజేస్తున్న దృశ్యం

## 76 మంది జనసేన నాయకుల అరెస్ట్ పోలీసుల దిగ్బంధంలో నోవాటెల్ జన సేనాని పవన్‌కు నోటీసులు

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త:** విశాఖలో టెన్షన్ వాతావరణం చోటు చేసుచేసుకొంది. విశాఖ విమానాశ్రయం వద్ద మంత్రులు వైసీపీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎయిర్‌పోర్ట్‌లో మంత్రులు రోజా, జోగి రమేష్‌లతో పాటు వైవీ సుబ్బారెడ్డిల వాహనాలపై జరిగిన దాడి కేసులో బాధితుల ఫిర్యాదు మేరకు జనసేన నాయకులను బాధ్యులను చేస్తూ విమానాశ్రయంలోని సీసీటీవి పుటేజ్‌ల ఆధారంగా సెక్షన్307తో పాటుగా సెక్షను 147, 148, 149, 341, 324, 325, 427, 188ఐపీసీ రెడ్ విత్ 34 ఐపీసీ అండ్ సెక్షన్ 3 ఆఫ్ పిడిపిపి యాక్ట్ కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. **పోలీసులు అరెస్ట్ చేసిన జనసేన నాయకులు వీళ్ళే.** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన విశాఖ పర్యటన ఉద్రిక్తతలకు దారి తీసిన సంగతి తెలిసిందే.. ఎయిర్పోర్ట్ సమీపంలో మంత్రి రోజూపై కొందరు వ్యక్తులు దా డికి ప్రయత్నించారని ఆమె సహా యకుడు దిలీప్ కుమార్ ఫిర్యాదు మేరకు ఎయిర్పోర్ట్ పీఎస్‌లో కేసు నమోదుచేశారు. లోహపు మూత తగిలి తన తలకు గాయమైనదని ఫిర్యాదులో పేర్కొన్నారు. 300 మంది జనసేన కార్యకర్తలు దాడికి పాల్పడినట్టు ఫిర్యాదులో ఆరోపించారు. ప్రభుత్వ ఆస్తులను, వాహనాలను ధ్వంసం చేశారని ఎయిర్పోర్ట్‌లో విధులు నిర్వహిస్తున్న సిఐ నాగేశ్వరావు ఫిర్యాదు మేరకు పలువురిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. ఈ రెండు ఫిర్యాదులకు సంభందించి 28 జన సేన నాయకులు తమ్మారెడ్డి శవి శంకర్, బొలిశెట్టి సత్య నారాయణ, కోనా తాతారావు, సుం దరపు విజయకుమార్, పంచకర్ల సందీప్, కొల్లూరి రూపా, బొడ్డేపల్లి రఘు, పీతల మూర్తి యాదవ్, పివిఎస్ ఎస్ఎన్ రాజు, పంధారి వెంకట్, లంకా త్రినాద్, బంటు రవి, తాతల్, వీరేందర్, అంగటి శ్రావణ్‌కుమార్, గరకిన రవి, కదవాక్ తరుణ్ కుమార్, చిట్టిపల్లి శ్రీను, బొగ్గి శ్రీనివాస్ పట్నాయక్, తోటకూర మంగ, రాయపురెడ్డి కృష్ణ, గట్టా రామారావు, గుమ్మడి శ్రీరామ్, దాసరి వెంకట సత్య అచ్చుతరావు, రొబ్బ మహేష్, గుండెం రాంబాబు, మంచల శివ, బొగ్గు శ్రీను, రౌత్ ప్రసాద్‌తో పాటు మరో 38 మందిపై కేసులు నమోదు చేశారు. వారందరినీ అరెస్ట్ చేసిన రిమాండ్‌కు తరలిం చారు. అరెస్ట్ అయిన వారందరిని వైద్య పరీక్షీల అనం తరం న్యాయమూర్తి ఎదుట హాజరపరిచి రిమాండ్‌క తర లించనున్నట్టు తెలుస్తుంది. నగర పోలీసులు జన సేన నాయకులపై చట్ట ప్రకారమే చర్యలు తీసుకున్నామని విశాఖ నగర పోలీ సులు ప్రకటనలో తెలిపారు. 200 నుంచి 300 మంది వరకు జనసేన నేతుల శనివారం ఎయిర్‌పోర్ట్‌వద్ద గుమిగూడారని, మంత్రి రోజాతో పాటు వైఎస్సార్ పార్టీ నాయకులపై అనుచినత వ్యాఖ్యలు చేసినట్టు తెలిపారు. బారులుగా గుమిగూడిరాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపాలనే ఉద్దేశంతో దాడి చేసిబలమైన గాయాలే చేసినట్టు తెలిపారు.. బారులుగా గుమిగూడి రాళ్లతో, పార్టీ జెండా కర్రలతో, పదునైన ఇనుప వస్తువులతో చంపాలనే ఉద్దేశంతో దాడి చేసి బలమైన గాయాలు చేసినట్టు స్పష్టం చేశారు. ప్రజాశాంతికి భంగం వాట్లిడమే కాకుండా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం కూడా జరిగిందన్నారు. ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాలల్లో సెక్షన్ 30 మంది వరకు ప్రయాణికులు నిర్ణీత సమయంలో ఎయిర్ పోర్ట్‌కు చేరుకోలేక విమా నాలు మిస్ చేసుకున్నారని తెలిపారు. బాధ్యులైన జనసేన నయాకులూ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకొన్నట్టు పేర్కొన్నారు. నోవా టెల్‌లో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బస చేసిన ఫ్లోర్లో శనివారం అర్ధరాత్రి పోలీసులు తఖీకీలు నిర్వహించారు. ఎయి ర్పోర్ద్ దాడి ఘటనలో బాధ్యులైన జనసేన నాయకులను అదుపులోనికి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఆదివారం కూడా నోవాటెల్ హోటల్ చుట్టూ పోలీసులు భారీగా మోహరించారు. హోటల్‌కి 100 మీటర్ల పరిధిలో జనసంచారం లేకుండాపోలీసులు పహారా కాశారు. **పవన్ కళ్యాణ్‌కు నోటీసులు:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కు పోలీసులు నోటీసులు అందజేశారు. పవన్ కళ్యాణ్ మీడియా సమావేశం నిర్వహిస్తుండగా ఈస్ట్ ఏసిపి హర్షితచంద్ర పవన్ కళ్యాణ్ వద్దకు వెళ్లి నోటీసులు ఇచ్చారు. నగరంలోని సెక్షన్ 30 అమల్లో ఉన్నపు ్పడు జనసేన ర్యాలీ నిర్వహించినందుకు నోటీసులు ఇచ్చినట్లు పేర్కొన్నారు.



# కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక నేడే

## బరిలో ఖర్గే, శశిథరూర్

### దేశ వ్యాప్తంగా 65 పోలింగ్ కేంద్రాలు

**న్యూఢిల్లీ, అక్టోబరు 16:** శతాధిక వర్ష కాంగ్రెస్ పార్టీకి సుమారు 20 ఏళ్ల తర్వాత సంస్థాగత ఎన్నికలు జరుగుతున్నాయి. అందులోనూ గాంధీ కుటుంబేతర నాయకులు ఇపుడు పోటీలో ఉన్నారు. సీనియర్ కాంగ్రెస్‌నాయకుడు రాజ్యసభలో విపక్షనేత గాంధీ కుటుంబ విధేయుడుగా ముద్ర పడిన మల్లిఖార్జున్‌ఖర్గే ఒకవైపు మరోవైపు కేరళకు చెందిన ఉన్నత విద్యావంతుడు శక్తివంతమైన నాయర్ కుటుంబానికి చెందిన శశిథరూర్ పోటీపడుతున్నారు. సుమారు తొమ్మిదివేల మందికిపైగాప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతినిదులు రహస్య బ్యాలెట్‌లో పార్టీచీఫ్‌ను ఎన్నుకోడానికి ఎలక్టోరల్ కళాశాలను ఏర్పాటుచేసారు. 24 ఏళ్ల తర్వాత పార్టీకి గాంధీయేతర నేత అధ్యక్షుడుగా వస్తుండటంతో దేశవ్యాప్తంగా ఈఎన్నికపై ఉత్కం ఠ నెలకొంది. 137 ఏళ్ల చరిత్ర ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఆరోసారి సంస్థాగత ఎన్నికలు జరుగు తున్నాయి. దేశవ్యాప్తంగా 65 పోలింగ్‌కేంద్రాలు ఏర్పాటయ్యాయి. ఎఐసిసి ప్రధాన కార్యాల యంలోనూ కేంద్రం ఏర్పాటు చేసారు. సోనియా, ప్రియాంక గాంధీ వాద్రాలు ఎఐసిసి కార్యాలయంలో ఓటు వేయనుండగా రాహుల్‌గాంధీ కర్ణాటకలోని సంగనకల్లులోని భారత్‌జోడో యాత్ర క్యాంప్‌సైట్‌లో పిసిసి ప్రతినిధులైన సుమారు 40 మంది యాత్రీకులతో కలిసి ఓటువేస్తారు. కాంగ్రెస్ అధ్యక్షఎన్నిక ప్రచార సమయంలో థరూర్ అసమాన వ్యూహం అమలుచేసారు. అభ్యర్థులు, పార్టీ ఇద్దరు గాంధీలు కూడా తటస్థంగా ఉన్నారని అధికారిక అభ్యర్థి అంటూ ఎవ్వరూ లేరని చెపుతూ వచ్చారు.

# ఎంబిబిఎస్ ఇక హిందీలో..

## కోర్సు పుస్తకాలు ఆవిష్కరించిన అమిత్‌షా

**భోపాల్, అక్టోబరు 16:** వైద్య విద్యను హిందీ మాధ్యమంలో కొనసాగించేందుకు మధ్యప్రదేశ్ ప్రభుత్వం చేస్తోన్న ప్రయత్నంలో ముందడుగు పడింది. ఇందులో భాగంగా హిందీ మాధ్యమ పుస్తకాలను కేంద్ర హోంశాఖమంత్రి అమిత్ షా భోపాల్‌లో ఆవిష్కరించారు. దీంతో హిందీలో ఎంబిబిఎస్ కోర్సు ప్రారంభించిన తొలి రాష్ట్రంగా మధ్యప్రదేశ్ నిలిచింది. మధ్యప్రదేశ్‌లో 2022, 23 విద్యా సంవత్సరానికిగాను ప్రభుత్వ మెడికల్ కళాశాలల్లోని మొదటి ఏడాది విద్యార్థులకు హిందీలో మెడిసిన్‌ను బోధించనున్నారు. ఇందులో భాగంగా అనాటమీ, ఫిజియోలజీ, బయోకెమిస్ట్రీ సబ్జెక్టుల పుస్తకాలు హిందీలో అందుబాటులోకి తెచ్చారు. ఈ పుస్తకాల ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ మెడికల్, ఇంజినీరింగ్ కోర్సులను హిందీలో నేర్చుకోలేమనే భావనను తొలగించేందుకే తాము ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు. హిందీ మాధ్యమంలో చదివి కూడా జీవితంలో ముందుకు సాగగలమనే ఆలోచనను ఆచరణలో ≫2

# దూసుకొస్తున్న 'సిత్రాంగ్'

## తీవ్ర వాయుగుండం తుఫానుగా రూపాంతరం

**ప్రభాతవార్త, విశాఖపట్నం:** బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుఫాన్‌గా మారిందని దీని ప్రభావం ఆంధ్రప్రదేశ్‌పై ఉటుందని వాతావరణశాఖ అధికారులు తెలిపారు. ఈనెల 18న ఉత్తర అండమాన్ సముద్రంలో ఉపరితల ఆవర్తనం ఏర్ప డనుందని, ఇది క్రమేపీ బలపడి 20 నాటికి అల్పపీడనంగా మారుతుందని వాతావరణశాఖ తెలిపింది. ఇది తీవ్ర వాయుగుండంగా బలపడి ఆంధ్రప్రదేశ్ దిశగా పయనించి తుఫానుగా, పెనుతుఫానుగా మారే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వాతావరణశాఖ తెలిపింది. దీనికి 'సిత్రాంగ్' అనే పేరును థాయ్‌లాండ్ సూచించింది. థాయ్ భాషలో సిత్రాంగ్' అంటో వదలనిధి' అని అర్థం. సిత్రాంగ్ సూపర్ సైక్లోన్‌గా మారితే దీని ప్రభావం ఏపీ, ఒడిశా, పశ్చిమ బెంగాల్, తెలంగాణా రాష్ట్రాలపై కూడా అధికంగానే ఉంటుందని అధికారులు తెలిపారు. దీని ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు సంభవించే ప్రమాదం ఉందని భారత వాతావరణశాఖ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఈనేపథ్యంలో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉన్నట్టు ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. తుఫాను ప్రభావిత రాష్ట్రాలకు ఇప్పటికే అప్రమత్తంగా ఉండాలని హెచ్చరికలు జారీ చేశాయి.

వార్త


మనిషి ఆకలితో ఉన్నప్పుడు అభిమానం, కులం, విద్య, జ్ఞానం, హోదా, అనురాగం అన్నీ మర్చిపోతాడు.

-అవ్వైయార్

# మూడోసారి జిన్‌పింగ్

తన నిరంకుశ ధోరణులతో స్వేచ్ఛను అణచివేసి అధికారపక్షానికి వ్యతిరేకతను సమూలంగా తొక్కిపెట్టే చర్యలతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన చైనా అధినేత జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. నేడు జరిగే కమ్యూనిస్టుపార్టీ సర్వ సభ్య సమావేశాల్లోనే పార్టీ అధ్యక్షుడుగా తిరిగి ఎన్నికయ్యేందుకు జిన్‌పింగ్ తన వ్యూహాలను అమలు చేస్తున్నారు. వాస్తవానికి జిన్‌పింగ్ పాలనపై తీవ్రస్థాయిలో వ్యతిరేకత ఉన్నప్పటికీ పైకి ఎక్కడా కనిపించడంలేదు. ఎందుకంటే అవినీతి సాకుతో వీరందరిని జైళ్లకు పంపిస్తున్న జిన్‌పింగ్ శైలి పట్ల జంకుతున్నారు. ఇపుడు జరిగే 20వ కమ్యూనిస్టు కాంగ్రెస్‌లో ఆయన పేరును మళ్లీ ప్రకటించేలా వ్యూహాలు కదుపుతున్న జిన్‌పింగ్ చైనా రాజ్యాంగాన్ని కూడా తనకు అనుకూలంగా సవరించుకోగలిగారు. 1990నుంచి ఒకనేత రెండు పర్యాయాల కంటే ఎక్కువ అధ్యక్ష పదవిని చేపట్టకూడదు. అయితే 2018లో ఈ పరిమితిని తొలగించే సవరణకు చైనా చట్టసభల్లో ఓటువేసేలా చేసుకున్న జిన్‌పింగ్ అవసరమయితే శాశ్వత అధ్యక్షుడుగా కూడా కొనసాగేందుకు వీలుగా రాజ్యాంగాలను సవరణ చేసుకున్నారు. 2012లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిరంకుశత్వం మరింత పెరిగిందని అక్కడి ప్రజలు భావిస్తారు. అసమ్మతిని అణచివేయడం, విమర్శలు తొక్కిపెట్టడం, పలుకుబడి కలిగిన కోటీశ్వరులను వారి వ్యాపార సామ్రాజ్యాలను అణచివేయడం వంటి చర్యలు నిత్యకృత్యం అయ్యాయి. ప్రస్తుతం జిన్‌పింగ్ చైనాలో మావో తర్వాత అత్యంత నిరంకుశనేతగా పరిగణిస్తారు. ఆయన హయాంలోనే ఉయ్‌ఘర్ ముస్లింలపై వేధింపులు కూడా ఎక్కువయ్యాయి. పునర్విద్యాశిబిరాల పేరిట ఉయ్‌ఘర్ ముస్లింలను లక్షలాది మందిని ఈ శిబిరాల్లో చేర్చి నిర్బంధ ఆకృత్యాలకు పాల్పడుతున్నట్లు ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల విభాగం కూడా వెల్లడించింది. అయినా కూడా చైనా సామ్రాజ్యవాదనేతగా జిన్‌పింగ్ తన పంథాను వీడలేదు. హాంకాంగ్‌ను దారికి తెచ్చుకున్నారు. తైవాన్ చైనాలో భూభాగమేనని అవసరమైతే సైనిక చర్యతో తమలో కలిపేసుకుంటామని కూడా ప్రపంచ దేశాలను హెచ్చరించింది. చైనాలో ప్రాథమిక చట్టాలుగా మావో జెడాంగ్ ఆర్థికసంస్కరణలు ప్రవేశపెట్టిన నేత డెంగ్ జియావో పింగ్ సూత్రాలు మాత్రమే అమలులో ఉన్నాయి. జిన్‌పింగ్ అధికారంలోకి వచ్చాక ఎక్కడలేని సవరణలు జరిగాయి. ఇక విప్లవకారుడి కుమారుడిగా అంచెలంచెలుగా ఎదుగుతూ వచ్చిన జిన్‌పింగ్ తనకు ఎదురయిన కష్టాలే అనుభవ పాఠాలుగా తీర్చిదిద్దుకున్నారు. అదేక్రమంలో 2012లో అధ్యక్షుడుగా పాలన పగ్గాలు చేపట్టినప్పటి నుంచి అన్నిస్థాయిల్లో ఉన్న అవినీతిని అంతంమొందిస్తానని ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఇప్పటివరకూ సుమారు 48 లక్షలమంది అధికారులు, సిబ్బందిని బదలీ చేసారని అంచనా. అలాగే తన రాజకీయ ప్రత్యర్థులకు జీవితఖైదు లేదా మరణశిక్ష, దేశ బహిష్కరణలు వంటివి విధించి తనకు ఎదురు లేకుండా చేసుకోగలిగారు. 1974నుంచి హుబేయి ప్రావిన్స్ కేంద్రంగా ఆయన ప్రారంభించిన క్రియాశీల రాజకీయాలు కమ్యూనిస్టు పార్టీనేతగాను, చైనా దేశాధ్యక్షుడిగాను చేసాయి. సమిష్టినాయకత్వానికి వ్యతిరేకంగా జిన్‌పింగ్ వేసిన ఎత్తులు ఫలించకపోయినా ఇప్పటికీ శతవిధాలుగానే యత్నిస్తున్నారు. ఒకేనాయకత్వం దేశానికి అవసరమన్న భావనను బలంగా వ్యాపింపచేసారు. మీడియాను, స్వేచ్ఛను అదుపుచేసి మొత్తం తన అధీనంలోకి తెచ్చుకున్నారు. చైనా ఆర్థికవ్యవస్థ తిరోగమనానికి బ్రేకులు వేసేందుకు వీలుగా ప్రభుత్వరంగ పరిశ్రమలను తగ్గించారు. కాలుష్య నివారణ, చైనాతో ప్రపంచ వాణిజ్య సంబంధాలను పెంచేందుకు బెల్ట్‌రోడ్ ఇనిషియేటివ్ ప్రవేశపెట్టి ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించారు. అలాగే దక్షిణ చైనా సముద్రజలాల్లో పట్టుకోసం ఆసియా, ఆఫ్రికా దేశాల్లో కోట్ల డాలర్ల పెట్టుబడులు కుమ్మరించి ఆదేశాలకు సైతం చైనా ప్రాబల్యాన్ని విస్తరించారు. అయితే జిన్‌పింగ్ ప్రవేశపెట్టిన జీరో కొవిడ్ పాలసీతో ఆర్థికసంక్షోభం ఎదుర్కొంటోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ కూడా బలహీనపడటం అందులోనూ చైనా వంటి దేశాలు సంక్షోభాన్ని ఎదుర్కొనడం వంటివి జిన్‌పింగ్‌కు కొంత ప్రతికూలంగా మారాయి. మరోపక్క జాతీయ భద్రతా చట్టం ప్రవేశపెట్టి వేర్పాటు వాదం, విదేశీ శక్తులతో చేతులు కలపడంవంటి వాటిని దేశద్రోహచర్యలుగా పరిగణిస్తూ జీవిత ఖైదు విధించే శక్తివంతమైన చట్టాలను తీసుకువచ్చి తనప్రత్యర్థులపైనే ప్రయోగించారు. ఈ చట్టంతోనే ప్రజాస్వామ్యవాదులు, హక్కుల నేతలు, రాజకీయ ప్రత్యర్థులను అరెస్టుచేసారు. ఆపిల్‌డైలీ, స్టాండ్ న్యూస్ వంటి మీడియా సంస్థలపైనా వేటువేసారు. ప్రస్తుతం జిన్‌పింగ్‌కు రాజకీయ వారసత్వం లేకపోవడంతో ఇపుడు ఆయన శాశ్వత అధ్యక్షుడిగా కొనసాగేందుకు తన వ్యూహాలను మార్చు కుంటున్నట్లు తెలుస్తోంది. మరోపక్క చిన్నచిన్న దేశాలను మచ్చికచేసుకుని దారికి తెచ్చుకోవడం. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు సృష్టించి కొద్దికొద్దిగా ముందుకు జరుగుతూ ఆక్రమణలకు పాల్పడి తమ భూభాగంగా ప్రకటించు కుంటూ సామ్రాజ్య విస్తరణను చేపట్టిన జిన్‌పింగ్ అంటే చైనీయులకు ఇష్టంగానే ఉంది. ఇవే జిన్‌పింగ్ మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు మూలం అవుతున్నాయి. జిన్‌పింగ్ నాయకత్వంపై చైనాలో భిన్నస్వరాలు వినిపిస్తున్నా ప్రస్తుత తరుణంలో అధ్యక్షుడుగా ఆయనే కొనసాగాలన్న దృక్పథం మాత్రం ఎక్కువమందిలో వ్యక్తం అవుతోంది. అదే జిన్‌పింగ్‌కు మూడోసారి అధ్యక్షుడు అయ్యేందుకు బలమైన మద్దతిస్తున్నదనడంలో ఎలాంటి సందేహంలేదు.

దిగజారడం ప్రారంభించనేకూడదు. ఒక్కసారి దిగజారితే ఇక దానికంతే ఉండదు.



హెచ్.లాంగ్‌ఫెలో

కోపాన్ని జయించలేనివాడికి ఇతరుల సామర్థ్య లోపాన్ని విమర్శించే హక్కు ఉండదు.




ఇ.గిబ్బన్

# మహిళా భద్రత కాగితాల్లోనేనా?

**అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాల లు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవ ర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవు తుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది.**

**ఈదరశ్రీనివాసరెడ్డి**

ఒకప్పుడు మన దేశాన్ని బ్రిటిష్ పాలకులు పరిపాలించే రోజులలో ఏ చిన్న తప్పు జరిగినా సమాజంలోని ప్రజలందరూ స్పందించి ఏకతాటిపై నిలిచిఎదురొడ్డి పోరాడేవాళ్లు. అటువంటి పోరాటస్ఫూర్తి వల్లే మన దేశానికి స్వాతంత్ర్యం సాధించడం సాధ్యమైంది. కానీ స్వాతంత్ర్యం సముపార్జన తరువాత రానురాను భారతీయ సమాజంలో అవినీతి, అక్రమాలు, అన్యాయాలను ఎదిరించే స్ఫూర్తి కొరవడుతూ వచ్చిందనే చెప్పాలి. ఇంకా చెప్పాలంటే మన భారతీయ సమాజం నెమ్మదిగా అవినీతి అక్రమాలు, అన్యాయాల పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ వాటిని అంగీకరించడానికి అలవాటుపడ్డాడేమో అనిపిస్తుంది. ఇప్పటికే మన ప్రజలు సమాజంలో జరిగేఅవినీతిని అంగీకరించడం నేర్చుకున్నారు. లంచం అడిగేవాళ్లకన్నాలంచం ఇచ్చేవాళ్లే నేడు సమాజంలో ఎక్కువయ్యారు. ఒకప్పుడు అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకుడినికాని, అధికారిని కాని వెలివేసినట్లు చూసేవాళ్లు. కానీ నేడు అటువంటివారే సమాజంలో ఆదర్శ పురుషులుగా వెలుగొందుతున్నారు అంటే ప్రజల ఆలోచనా విధానంలో ఎటువంటి మార్పులు వస్తున్నాయో అర్థంచేసుకోవచ్చు. ఇప్పుడు క్రమేణా మహిళలపట్ల జరిగే దారుణమైన లైంగికదాడులను కూడా సమాజం అంగీకరిస్తూ రావటం చూస్తూ ఉంటే అసలు మన నాగరిక ప్రపంచంలో ఉన్నామా అనిపిస్తోంది. ప్రతిరోజు మనదేశంలో ఎక్కడో ఒక దగ్గర మహిళలపై లైంగిక దాడులు జరిగిన వార్తలు పత్రికల్లో మనకు కనబడటమే ఇందుకు ప్రత్యక్ష సాక్ష్యం. ఒకప్పుడు దేశంలోని మహిళా సమాజాలు, కమిషన్లు కూడా దేశంలో ఏ మూలనైనా మహిళలపై ఏ చిన్న లైంగికదాడి జరిగినా విపరీతంగా స్పందించేవి. కానీ రానురాను వాటిస్పందన కూడా నేడు అంతంత మాత్రంగానే ఉంటుంది. నిజానికి వాళ్లని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ప్రతిరోజు దేశంలో ఏదోఒక మూల మహిళలపై లైంగిక దాడి జరుగుతూఉంటే వారు మాత్రంఎన్నాళ్లని గొంతు చించుకుంటారు. అరచి అరచి వాళ్ల గొంతులు నొప్పి పుడుతున్నాయే తప్ప మృగాలతో నిండిన ఈ పురుషాధిక్యత సమాజంలో మాత్రం ఏ మార్పు రావడంలేదు. మహిళలు ఎంతపెద్ద చదువులు చదువుకున్నా ఎంతపెద్ద ఉద్యోగం చేస్తున్నా, తలవంచుకుని తాళి కట్టించుకోమని చెబుతున్న పురుషాధిక్యతతో నిండిన భారతీయ సమాజానికి వారిపై జరుగుతున్న లైంగిక దాడులు పెద్ద నేరాలుగా అనిపించకపోవచ్చు. పైపెచ్చు ఇటువంటి దాడులు జరిగినప్పుడు పరోక్షంగా గాని ప్రత్యక్షంగా గాని తప్పంతా మహిళలదేనని వాదించే మగవాళ్ల కన్నా ఆడవాళ్లే మనదేశంలో ఎక్కువ. దీనికి కొంత కారణం మన సంస్కృతి సాంప్రదాయాలలో మహిళలకు ఇచ్చిన స్థానం కావచ్చు. మరికొంత కారణం నేడు మీడియాలో సామాజిక మాధ్యమాల్లో మహిళలను ఒక వ్యాపార వస్తువుగా పరిగణించి అసభ్యంగా, అభ్యంతరకరంగా చిత్రీకరించడంకావచ్చు. నేడు చలనచిత్రాల దగ్గర నుండి సామాజిక మాధ్యమాల వరకు అత్యంత పాశవికంగా మహిళలపై జరుగుతున్ననేరాల పట్లనోరు విప్పేవారు లేకపోగా అటువంటి నేరాలు మహిళలు చేసుకున్న పాపాలుగా లేదాదేవుని శాపాలుగా, ఇంకా చెప్పాలంటే వారి ప్రవర్తనకు సమాజం విధించిన శిక్షగా భావించడం నేటి పురుషాధిక్యత సమాజం భావదరిద్రానికి నిదర్శనం. ఎప్పుడైతే ఆడది అర్ధరాత్రి కూడా ఎటువంటి భయంలేకుండా తిరగగలుగుతుందో అప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లని, ఒక మహానుభావుడు ఉటంకిస్తే, అసలు అర్ధరాత్రి ఆడది తిరగాల్సిన అవసరం ఏమిటని విమర్శించే మహాపురుషులు ఉన్న సమాజం మనది. ఇటువంటి సంస్కృతితో నిండిన మన సమాజంలో తనపై జరుగుతున్న వేధింపులు వెక్కిరింపులపట్ల ధిక్కారస్వరం వినిపించడం కూడా నేరంగానే పరిగణించబడుతుంది. తన ప్రమేయం లేకపోయినా కూడా తనపై జరుగుతున్న దాడులను ఎదిరించలేకపోగా, ఆ దాడివల్ల ఏర్పడ్డ కళంకాన్ని జీవితాంతంమోస్తూ భరించాల్సిన దుస్థితినేడు నెలకొన్నది. ఒకప్పుడు అక్కడక్కడ మహిళలపై జరుగుతున్న వేధింపులుగాని లైంగికదాడులు గాని కేవలం అపరిచితుల చేత, ఏ అర్ధరాత్రి అపరాత్రో, ఏ మారుమూల నిర్జన



ప్రాంతంలోనో జరిగేవి. కానీ నేడు పట్టపగలు, సభ్యసమాజం నడుమ పక్కింటిలో, నట్టింటిలో, నడిరోడ్డుపై, బంధువుల చేత, స్నేహితుల చేత, పక్కింటివాళ్లవల్ల లైంగిక దాడులకు గురికావటం అత్యంత దురదృష్టకరం. జాతీయ నేర పరిశోధనల నివేదిక 2019 ప్రకారం 94 శాతం అత్యాచార సంఘటనలలో నిందితులందరూ బాధితులకు తెలిసినవాళ్లే. ఈ నిందితులందరూ ఇటువంటి నేరాలకు పాల్పడడానికి వారు పెరిగిన వాతావరణం మహిళల పట్ల వాళ్ల ఆలోచన విధానమే ముఖ్యకారణం. ఒక నిర్భయ కావచ్చు లేదా బిల్కిస్ బానో కావచ్చు. లేదా దిశా కావచ్చు. వీరందరి మీద జరిగిన అత్యాచారాలను చూసి మహిళా లోకం దిగ్భ్రాంతిచెందింది అనటంలో ఎటువంటి సందేహం లేదు. ఈ దేశంలో మహిళలకు భద్రత లేదు. వారి ఆక్రందనలకు ప్రతిస్పందించే ప్రభుత్వం లేదు. వారి ఫిర్యాదులను పట్టించుకునే అధికారులు లేరు అని మనదేశంలోని ప్రతి మహిళ గట్టిగా నమ్ముతోంది. ప్రతిరోజు దేశంలో ఏదో ఒకమూల ముక్కుపచ్చలారని బాలికలమీద జరుగుతున్న అత్యాచారాల గురించి పత్రికల్లో కథనాలు ప్రచురితం అవుతూనే ఉన్నాయి. ఐదేళ్ల బాలిక నుండి 80ఏళ్ల ముసలమ్మ వరకు మృగాలబారిన పడి బలైపోతున్నారు. ఏదన్నా ఒక అత్యాచార ఘటనలేక లైంగిక దాడో జరిగినప్పుడు, దాన్ని రాజకీయ కోణంలోనుంచో లేక మత కోణంలో నుంచో మాత్రమే చూసి వివాదాలు రేపుతున్నారు తప్ప మూలాలపై మాత్రం దృష్టిసారించడం లేదు. ఉదాహరణకు ఇటీవల ప్రేమోన్మాదుల పగప్రతీకారాలకు బలవుతున్న యువతులను ఎక్కువగా చూస్తున్నాం. సంఘటన జరిగినప్పుడు బాధిత కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వటంతో తమ బాధ్యత తీరిపోతుందని అనుకుంటున్నారు కానీ, యువతీ యువకుల్లో ఇటువంటి సంఘటనల పట్ల అవగాహనకార్యక్రమాలు నిర్వహించడానికి ఇటు ప్రభుత్వాలు కానీ, అటు ప్రజాసంఘాలుగాని ముందుకు రాకపోవడం దురదృష్టకరం. 2002లో గుజరాత్ అల్లర్ల సమయంలో బిల్కిస్ బానో మీద జరిగిన దాడి విషయం తీసుకుంటే ఆమెపై దాడి జరగడానికి ముఖ్య కారణం 2019లో వచ్చిన పౌరసత్వచట్టానికి వ్యతిరేకంగా పోరాడటమే. ఆమెపై లైంగిక దాడిజరిగినప్పుడు ఆమె ఐదునెలలగర్భవతి. ఆమె మూడు సంవత్సరాల ముక్కుపచ్చలారని కుమారుని సైతం హత్య చేయడమేకాకుండా ఆమె కుటుంబానికి చెందిన 14మందిని హతమార్చారు అల్లరిమూక. ఈ సంఘటనతో ప్రమేయంఉన్న 11 మందిని కోర్టు నేరస్తులుగా గుర్తించి వారికి యావజీవ జైలు శిక్ష విధించడం జరిగింది. అయితే ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సత్ప్రవర్తన కలిగిన ఖైదీల జాబితాలో ఈ 11 మంది కూడా ఉండటం మహిళా లోకంలో అలజడిని రాజేసింది. అంటే ఒక మహిళ తనపై అత్యాచారం చేసిన వాళ్లను రోజూ తన కళ్ల ముందే కదలాడుతూ ఉండటం చూస్తూ అనుక్షణం తనకు జరిగిన అన్యాయాన్ని గుర్తుచేసుకుని కుమిలిపోవాల్సిందేనా? స్త్రీకిఅత్యంత గౌరవ స్థానానిచ్చి దేవతగా పూజించే మనదేశపు నాగరికత ఇదేనా అని మహిళాలోకం ప్రశ్నిస్తోంది. ఇటువంటి సంఘటనను కేవలం మతపరంగా ఆలోచించడం భావ్యంకాదు. ఇవి హిందూ ముస్లిం మతాల మధ్య జరిగే ఆధిపత్య ధోరణి కాదు. ఆడమగ మధ్య జరిగే అస్తిత్వపు పోరాటం అని గుర్తుంచుకోవాలి. లైంగికదాడి గురైన మహిళ జీవితాంతం ఆ కలంకాని మోస్తూ మానసికంగా కుమిలిపోతూ సమాజం ముందు ఒక నేరస్తురాలి లాగా బతకాల్సి రావడం దురదృష్టం అయితే, ఇటువంటి సంఘటన జరిగినప్పుడు తనమీద మృగాలు లాగాపడి తమ శిలాన్నిశరీరాన్ని దోచుకున్న నేరస్తులు తమకళ్లముందే తిరుగుతూఉంటే వారి మానసికఆరోగ్యం ఏమవుతుందో ఒక్కసారి ఎవరన్నా ఆలోచించారా? ఈ సంఘటన పునరావృతం కాకుండాఉండాలి అంటే మార్పు మన ఇళ్లలో నుండే రావాలి. తల్లిదండ్రులు పిల్లల్ని పెంచేటప్పుడు ఆడపిల్లలు కూడా మగపిల్లలతో సమానంగా పెంచినప్పుడే ఇది సాధ్యమవుతుంది. అనుక్షణం ఆడపిల్లలను కించపరుస్తూ, అవమాన పరుస్తూ వారి బతుకు మీదవారికే విరక్తి కలిగేట్టు వారిని పెంచితే ఇటువంటి సంఘటనలు జరగడంలో ఏమాత్రం ఆశ్చర్యంఉండదు. పాఠశాలలు, కళాశాలలో మహిళలపట్ల పురుషులు ఎంత బాధ్యతగా ప్రవర్తించాలో అవగాహనకార్యక్రమాలు కల్పించినప్పుడే కొంత మార్పు సాధ్యమవుతుంది. చలన చిత్రాల నుండి సామాజిక మాధ్య మాల వరకు ఆడవాళ్లను ఆటవస్తువులుగా పరిగణించి అసభ్యంగా చూపించడంపై నిషేధం విధించినప్పుడు మరికొంత సాధ్యమవుతుంది. ప్రభుత్వాలు కూడా మహిళలపట్ల చిత్తశుద్ధితో వారికి చట్ట సభల్లో సరైన ప్రాతినిధ్యంకల్పిస్తూ వారికొరకు దిశావంటిచట్టాలను రూపొందించినప్పుడు మాత్రమే ఇదిపూర్తిగా సాధ్యమవుతుంది. ●

# పెరుగుతున్న ఆకలి కేకలను అధిగమించలేమా?

**కె. ఎల్లారెడ్డి**

సోమాలియా ఈశాన్య ఆఫ్రికాలో హిందూ మహా సముద్రతీరంలో ఉన్న దేశం. 1960 జులై 1న సోమాలియా ఏర్పడింది. సోమాలియా వ్యవసాయిక దేశం. ప్రధాన ఎగుమతులు పశువులు, అరటిపండ్లు, తోళ్లు ప్రధానమైనవి. దిగుమతులలో వినియోగవస్తువులు, యంత్రసామాగ్రి మొదలైనవి. రాజధాని మొగాడిషూ. ఈ దేశంలో ముందు నుంచి ఆకలిచావులు ఉండటం ఆశ్చర్యం వ్యవసాయానికితగిన వాతావరణం ఉండటం లేదు. సరైన కాలంలో పంట దిగుబడి వచ్చే సమయానికి కరవు రావడం ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా సోమాలియాలోనే ఎక్కువ. భారత్ నుంచి గోధుమలు సోమాలియాకు చేరడం కొంత ఊరట. ఇటీవల కరవు, ఆకలి చావులు ఎక్కువగా ఉన్న దేశాలలో సోమాలియా ఒకటి. పిల్లలు, పెద్దలు బక్కపలచగా, డొక్కలు కనపడుతున్నట్లుగా, అస్థిపంజరం వలే వారి ఆకారాలు ఉంటున్నాయి. నోటితో ఊదితే పడిపోయేటటు వంటి స్థితి. పిల్లల్లో ఎక్కువ మరణాలు ఉంటున్నాయి. సరైన పరిశుభ్రత లేక ముఖ్యంగా పౌష్టికాహార లేమితో సోమాలియా ఉంది. సాయం కోసందేశాలు ముందుకు రాకపోవడం గమనార్హం. ఐక్యరాజ్యసమితి సంస్థ అయిన అంతర్జాతీయ ఆహార, వ్యవసాయ సంస్థ సోమాలియాకు కరవుబారిన పడిన దేశాలకు సహాయం అందించడానికి ముందుకు వచ్చింది. ఈ ఆహార సంస్థ ఇటలీలోని రోమ్‌లో ఉంది. విశ్వంలోని దేశాలు కరవు బారిన పడి ఆకలిచావులు ఉధృతమవుతున్న దేశాలలో ఈ సంస్థ సహాయకారిగా ఉంటోంది. ఇటీవల కరవును ఎదుర్కొంటున్న దేశాలలో సోమాలియాలోనే ఎక్కువ. ఆకలిచావులు కూడా ఈ దేశంలోనే ఎక్కువ. ఆకలి అనేది దేశాలకు ఓసామాజిక సమస్య. ఇప్పుడు నవీన యుగంలో ఆకలిచావులు సంభవించడం ఏ దేశానికి శ్రేయస్కరం కాదు. అవి దేశాలను తిరోగమనంవైపు నడిపిస్తాయి. ఈ సమస్యను ఎదుర్కోవాలి అంటే విశ్వంలోని వివిధ దేశాల మధ్య సహకారం ఉండాలి. ఏ ఒక్క దేశం ఆకలి బారిన



పడకూడదు. ఆకలి, కరవు, సోమాలియాలోనే కాకుండా హైతి, గ్వాటెమాల, మడగాస్కర్, జింబాబ్వే, నైజర్, కెన్యా, బిబౌటి ఈ దేశాలలో కూడా కాస్తో, కూస్తో ఉంది. వాతావరణ కాలుష్యం ఎక్కువ వర్షాలు అంతంతమాత్రమే. ఇక కరవు సర్వసాధారణమైంది. ప్రజలువాటితో మమేకమై జీవనం సాగిస్తున్నారు. ఆపన్న హస్తం అందించే వారివైపు, దేశాలవైపు చూస్తున్నాయి. ఈ దేశాలలో విపరీతమైన వేడిఉండటం కూడా ఒకలోపం. నేటికీ ఇథియోపియాలోని అడిస్ అబాబాలో ప్రపంచంలోని అన్ని దేశాల కంటే విపరీతమైన ఎండ, వేడిమి, అక్కడ కరవు తాండవం చేస్తోంది. అయినా నూనెగింజలు, చర్మాలు, కాఫీ మొదలైన వాటితో ఆ దేశానికిఆదాయం సమకూరుతోంది. వాటితో నష్టాలు పూడ్చుకొని నిలబడుతోంది. విశ్వంలో ఎక్కడా ఆకలి, కరవు అనే మాట వినిపించకూడదని అన్నిదేశాలు తేటతెల్లం చేస్తున్న ఆశించిన ఫలితాలు రావడం లేదు. విశ్వంలోని దేశాలు అనేక కూటములు ఏర్పాటు చేసుకుంటూ ఉంటాయి. ఆ కూటములలో ఎంతసేపు సహకారం, శాంతి, సుస్థిరత అనే మాటలే వినపడుతున్నాయే కాని కరవు, ఆకలితో అలమటిస్తున్న దేశాల ప్రజలకు సహాయం అందించాలన్న యోచన ఏదేశానికి లేకపోవడంకించిత్ ఆశ్చర్యం అనిపిస్తుంది. ఏతావాతా భారతదేశం ఒక్కటే ఆయా దేశాలవైపు చూసి చలించి ఎంతో కొంత సహాయం చేస్తుంది. కాని మిగతా దేశాలు ఏ సహాయం చేస్తున్నాయో తెలియడం లేదు. మనకు పొరుగున ఉన్న శ్రీలంక ఆర్థిక సంక్షోభానికి లోనైనప్పుడు భారత్ ఇంకా సహాయం అందిస్తోంది. పాక్‌లో కూడా కరవు వరదలు వచ్చిన దరిమిలా భారత్ సహాయసహకారాలు అక్కడి పౌరులకు కావలసిన సౌకర్యాలు అందిస్తోంది. ఇది హర్షించదగ్గ పరిణామం. ప్రపంచంలో ఎక్కడా కూడా కరవు, ఆకలి వినపడకుండా అభివృద్ధి చెందిన దేశాలు ఒక కూటమిగా ఏర్పడి వెనుకబడిన, అత్యంత వెనుకబడిన దేశాలకు సాయంచేయడానికి మేము ముందు ఉంటాం అని ప్రకటించాలి. అటువంటి అభివృద్ధి చెందిన దేశాల కూటమి ఏర్పడవలసిన అవశ్యకత ఉంది. అభివృద్ధి చెందినదేశాల లక్ష్యం, వెనుకబడిన దేశాలలో ఎక్కడా ఆకలి, కరవు అనేది వినపడకుండా చేయడమే లక్ష్యంగా పనిచేయాలి. ●

# ప్రజావాక్కు



### కాలయాపన కుయుక్తులు!

**రాష్ట్ర** రాజధాని అమరావతే అని రాష్ట్ర హైకోర్టు విస్పష్టమైన తీర్పు ఇచ్చిన ఏడు నెలల తర్వాత తీర్పును వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు సుప్రీంకోర్టును ఆశ్రయించడం కాలయాపన కుయుక్తి తప్పితే మరొకటి కాదు. రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే మూడురాజధానుల బిల్లును శాసనసభలో ఉపసంహరించుకున్న వైనాన్ని కోర్టుకు తెలియపరచడం జరిగింది. రాజ్యసభలో వైకాపానేత విజయసాయిరెడ్డి రాజధాని నిర్ణయం అధికారం రాష్ట్రాలకు బదలాయించాలని ఓ ప్రైవేటు బిల్లు ప్రవేశపెట్టారు. అంటే ఇప్పటికైతే రాష్ట్రాలకు ఆ అధికారం లేదన్నది విజయసాయిరెడ్డి తమ బిల్లు ద్వారా ధృవపరిచారు. వాస్తవం తెలిసి సుప్రీంకోర్టుకు వెళ్లడం రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వం మరో కాలయాపన వికృత క్రీడ అని చెప్పాలి.

-జి. రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### వైఫల్యాల బాటలో సంక్షేమ పథకాలు

**పేదలకు** లబ్ధి చేకూర్చే సంక్షేమ పథకాలు అనేకం వైఫల్యాల బాటలో ఉన్నాయి. ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేద ప్రజలకు ఒకవ్యక్తికి నెలకుఆరుకిలోల చొప్పున దొడ్డు బియ్యం ఉచితంగా సరఫరా చేస్తున్నారు. కొన్ని జిల్లాల్లో సన్న బియ్యం ఇస్తున్నారు. రకరకాల కారణాలతో ఈ బియ్యాన్ని ప్రజలు వంట చేసుకోవడంలేదు. వీటిని నల్లబజారులో కిలోకు పదినుండి ఇరవై రూపాయల వరకు విక్రయిస్తూ వారికి నచ్చిన ఖరీదైన బియ్యం కొనుగోలు చేసి వినియోగించుకుంటున్నారు. అలాంటి పక్షంలో ప్రభుత్వం ఉచిత బియ్యం సరఫరా చేసి ప్రయోజనంఏమిటి? నల్లబజారులో కొనుగోలుచేసిన విక్రయం దారులు వాటిని ఇతర రాష్ట్రాలకు దొంగరవాణా చేస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలను అరికట్టాలి. వంటచేసుకొని తినడానికి ఉద్దేశించిన ఉచితబియ్యం పథకం పక్కదారి పట్టడం దురదృష్టకరం. దీనిని అరికట్టాలంటే సరఫరాను రద్దు చేయాలి.

-జి. అశోక్, గోదూర్, జగిత్యాలజిల్లా

### భ్రష్టుపడుతున్న వివాహ సంస్కృతి

**సమాజం** శరవేగంగా మారుతోంది. ఒకప్పుడు భారతీయ వివాహ సంస్కృతి మిగతా దేశాలకి మార్గదర్శకంగా ఉండేది. నేడువివాహ వ్యవస్థ భ్రష్టుపట్టిపోయింది. అక్రమ సంబంధాలు, ప్రియునితో లేక ప్రియురాలితో కలిసి భర్తను లేక భార్యను హత్య చేయడం ఓ పరిపాటి అయిపోయింది. ఇష్టం లేకపోయినా కట్నంకోసం, కానుకలకోసం, ఆర్థిక భద్రత కోసం తల్లిదండ్రులు పెళ్లిళ్లు చేస్తున్నారు. ఇష్టం లేని పెళ్లిళ్లు ఎంత కాలం నిలబడవు. కనుక వివాహం అంటే జీవిత భాగస్వామి.

-వి.కనకమ్మ, విశాఖపట్నం

### విద్యావ్యవస్థ బలోపేతం

**ఎపిలో** విద్యారంగాన్ని పటిష్టపరచడానికి ఇప్పటికే ఎన్నో చర్యలు చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో అడుగు ముందుకేసింది. ప్రతిమండలానికి ఇద్దరు ఎంఈఓలను నియమించడానికి ఉత్తర్వులు విడుదల చేసింది. ఎంఈఓల విధులు, బాధ్యతలను కూడా ప్రభుత్వం జీవోలో స్పష్టం చేసింది. ఒకరు మండలంలోని విద్యావ్యవహారాలు పర్యవేక్షణ చేయనున్నారు. పాఠశాలలను సందర్శించడం, మధ్యాహ్నభోజనం తనిఖీ చేయడం తదితర విధులు నిర్వహిస్తారు. మరొకరు పరిపాలన బాధ్యతలు చూసుకుంటారు. ప్రస్తుతం ప్రతి మండలంలో 60 నుంచి 100కుపైగా పాఠశాలలను మండల విద్యాధికారులు పర్యవేక్షణ చేయాల్సి ఉంది. ఇందులో ప్రభుత్వఎయిడెడ్, ప్రైవేట్ పాఠశాలలున్నాయి. ఇది ఎంఈఓలకు తలకి మించిన భారంలా ఉంది. ప్రభుత్వ తాజా నిర్ణయాన్ని స్వాగతిస్తున్నారు.

-సి. చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### స్వీయ నియంత్రణ అవసరం

**నేడు** ఎంతోమంది అతివేగంగా వాహనాలు నడుపుతూ ప్రాణాలు కోల్పోతున్నారు. రయ్యి రయ్యిమంటూ దూసుకుపోతే ఆ మజానే వేరనుకుంటూ మృత్యువు పాలవుతున్నారు. ఇతరుల చావులకు కారణమవుతున్నారు. ఈ అతివేగం వల్ల అవయవాలు కోల్పోయిఅవిటివాళ్లుగా మారుతున్నారు. అన్నింటి కంటే ప్రాణం ముఖ్యమని తెలుసుకొని స్వీయ నియంత్రణ అలవర్చుకుని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి.

-ఎన్. కృష్ణ, హైదరాబాద్

### అధికారం కోసమే అవినీతిప్రచారం

ప్రజారంజకంగా పాలన చేస్తూ మంచి పేరు తెచ్చుకుంటుంటే చాలు ఆ పార్టీ నాయకులపై బిజెపి నాయకులు విషం కక్కడం మొదలుపెడతారు. అవినీతిపరులని దూషిస్తూ ప్రజల దృష్టిలో వారిని విలన్లుగా చూసే ప్రయత్నం చేస్తారు. 2014లో కాంగ్రెస్ నుంచి మొదలైన వారి ఈ అవినీతి ప్రచారం క్రమక్రమంగా వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రాంతీయ పార్టీలవైపుకి మళ్లింది. ఆప్, శివసేన, ఎన్.సి.పి. తాజాగా టి.ఆర్.ఎస్ ఈ పార్టీల్లో బిజెపికి దుర్మార్గపు ప్రచారానికి బలైన నాయకులు ఎందరో ఉన్నారు. ఒకవేళ తమ ప్రచారం విఫలమైతే ప్రతిపక్ష ప్రభుత్వాలను కూలగొట్టే ప్రయత్నాలను బిజెపి తప్పకుండా చేస్తుంది. ఎమ్మెల్యేలలో బేరసారాలు సాగిస్తుంది. వారిని కోట్ల రూపాలతో కొనుక్కుంటుంది. ఇలాంటి నిష్కృష్టపు పనులకు స్వస్తి పలకాలి. తప్పుడు ప్రచారాలను చేయవద్దు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పరమపద సోపానానికే 'పాద' ప్రస్థానం!

**వరిగొండ కాశీ విశ్వేశ్వర రావు**

రాజకీయాల్లో రాణించాలంటే ప్రజాసేవలో మమేకమైనా అయ్యుండాలి. లేకుంటే పాదయాత్రల పేరుతో జనంలోనైనా ఉండాలన్న ధర్మసూక్ష్మం రాజకీయ నేతలంతా ఇప్పటికే వంటబట్టించుకున్నారు. రాజకీయాల్లో పీకే అంటే జాతీయస్థాయిలో ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ అని తెలుగు రాష్ట్రాల్లోనైతే పవన్ కళ్యాణ్ గుర్తొస్తారు. ఉన్నట్టుండి వ్యూహకర్త హోదా నుండి రాజకీయవేత్త హోదా కోసం తాపత్రయపడ్తున్నారో ఏమోకానీ ప్రశాంత్ కిషోర్ కూడా పాదయాత్రకు బయలుదేరారు. కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన కింగ్ కావాలనుకుని అర్జెంట్‌గా పాదయాత్రకు బయలుదేరారంటే ఆయన మనసులోని మాట ఇప్పటికే జనానికి అర్థమైపోయింది. పాదయాత్రల ప్రస్థానం పరమపద సోపానానికేనని అందరికీ తెలిసిందే. అలాంటి ఆకాంక్షలున్న వారికి పాదయాత్రలు తప్పవు. ప్రశాంత్ కిషోర్ తమతో ఉన్నాడంటే విజయం తమతో ఉన్నట్లు ఇంకా దేశంలోని చాలా ప్రాంతీయ పార్టీలు భావిస్తున్నాయి. ఆయన ఆయా పార్టీల వెంట ఉన్నారో లేదో చెప్పలేం కానీ చాలాపార్టీలు పీకే తమ వెంట ఉన్నాడని ఇప్పటికీ చెప్పుకొంటూనే ఉన్నారు. ఆయా రాష్ట్రాల్లో రాజకీయంగా ఎలాంటి నిర్ణయాలు తీసుకున్నా అది ప్రశాంత్ కిషోర్ ప్లాన్ ప్రకారమే జరిగిందని భావనలో ఆయా పార్టీల కార్యకర్తలు, మీడియా కూడా ఊహించుకునే పరిస్థితి ఉంది. అలాంటి ప్రాచుర్యాన్ని పొందడానికే పార్టీలు ఉవ్విళ్లూరుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిషోర్ ప్రభ ఏమీ తగ్గిపోలేదని చెప్పుకోవచ్చు. రాజకీయవేత్తలకైతే పాదయాత్రలు తమ రాజకీయపథ నిర్దేశిస్తాయని నమ్మే రోజుల్లో మనం ఉన్నాం. మొన్నా మధ్య వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 1475 కిలోమీటర్ల మేరకు చేసిన పాదయాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. ఆ తర్వాత జగన్మోహన్‌రెడ్డి కూడా 3648 కిలోమీటర్ల మేర ప్రజాసంకల్ప, ఓదార్పు యాత్రల తర్వాతనే ముఖ్యమంత్రి సీట్లో కూర్చోగలిగారు. వారిద్దరికీ పాదయాత్రలో జనం బ్రహ్మరథం పట్టిపదవుల్లో కూర్చోపెట్టారన్నది జన విదితమే. పాదయాత్రల పరమార్థం పరమపద సోపానమన్నది ఎవరూ కాదనలేని సత్యం. తాజాగా రాజశేఖర్‌రెడ్డి తనయ వైఎస్ షర్మిల తెలంగాణలో పాదయాత్ర చేస్తున్నారు. ముఖ్యమంత్రి పదవే ఆమె అంతిమ లక్ష్యం. తాజాగా జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవి చేపట్టినా చేకూరని ప్రయోజనం పాదయాత్రల వల్లనే చేజిక్కించుకోవచ్చుననే ఆలోచనతో యువరాజు రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్రతో ముందుకు కదిలారు.



ప్రశాంత్ కిషోర్

మంచి స్పందనే లభిస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో రాజకీయ వ్యూహకర్త కింగ్ మేకర్ స్థానాన్ని ఒదిలి కింగ్ అవ్వాలనుకుంటూ పాదయాత్రల దారిపట్టారు. బీహార్లో తాను మర్యాద పోగొట్టుకున్న చోటనే వెతుక్కోవాలని నిర్ణయం జరిగిపోయింది. కొంతకాలం క్రితం కాంగ్రెస్‌లో చేరి కీలకంగా మారి చక్రం తిప్పాలనుకున్నా అక్కడ యువరాజ బృందం పీకే పప్పులు ఉడకనివ్వలేదు. దాంతో బీహార్‌లోనైనా పర్వాలేదని సరిపెట్టుకున్నట్లున్నారు. బీహార్‌లోని పశ్చిమ చంపారన్ నుంచి 3500 కిలోమీటర్ల మేర సాగే 'జన్ సురాజ్' ప్రచారంలో భాగంగా పాదయాత్ర ప్రారంభించారు. మహాత్మాగాంధీ జయంతి పురస్కరించుకొని యాత్ర ప్రారంభించినా అనుకున్నంత స్పందన రాలేదు. అదలా ఉంచితే నేరుగా రాజకీయాలలో ప్రవేశించడానికి ఇది ముందస్తు కసరత్తుగానే భావించాలి. దాదాపు సంవత్సరంపైగా సాగే ఈ పాదయాత్ర అనంతరం ఎలాగూ ఎన్నికల క్షేత్రంలో ప్రవేశించే రోజువస్తుంది. ఇదేమీ తలవని తలంపుతో చేపట్టిన యాత్రకాదు. 2018లో జేడీయులో చేరిన ప్రశాంత్‌కిషోర్ తొలినాళ్లలో ఆపార్టీ ఉపాధ్యక్షునిగా అగ్రతాంబూలం అందుకున్నారు. కానీ ఆ పార్టీ అధ్యక్షుడు నితీష్‌కుమార్‌తో ఎక్కడో బెడిసి కొట్టడంతో ఆ పార్టీ ఉద్వాసన పలికింది. తొలుత బిజెపి, మలి విడత ఆంధ్రాలో, పశ్చిమబెంగాల్‌లో, తమిళనాడు రాష్ట్రాల్లో తాను వ్యూహకర్తగా ప్రచార తతంగం నడిపిన పార్టీలను అధికార పీఠం ఎక్కించడంలో ప్రశాంత్ కిషోర్ పాత్ర తక్కువేమీ కాదు. ఆపై ప్రశాంత్ కిషోర్ బృందంలోని ద్వితీయ శ్రేణి వ్యూహకర్తలు రాజకీయపార్టీ సేవల్లో విస్తృత తర్ఫీదు పొంది ఎవరి దారి వారు చూసుకున్నారు. కొన్ని రాష్ట్రాలలో పీకే శిష్యులే సొంతంగా వ్యూహకర్తలుగా ఎదిగారు. అయినా పీకే సేవలను ఇంకా కొనసాగిస్తున్నాయి. ఇన్నాళ్లూ కింగ్ మేకర్‌గా ఉన్న ఆయన ఇప్పుడు స్వయంగా తానే రాజు కావాలని అనుకుంటున్నట్లు ఆయన చేపట్టిన పాదయాత్రల సంకల్పం చెబుతోంది. అందుకే బీహార్ ముఖ్యమంత్రి ఇచ్చిన ప్రతిపాదనను ఆయన తోసిపుచ్చడం చూస్తే బీహార్ జనానికి దగ్గర కావాలనే ప్రయత్నం తేటతెల్లమైంది. అందుకే జనం ఏమీ చెబుతారో విందామని జనంలోకి కదిలారు. అనుకున్నంత స్పందన రాకపోయినా సరే జనంలోకి వెళ్లే కొద్దీ వాళ్లే ఆదరిస్తారు. పైగా వారి వద్ద కొత్తరకం జిమ్మిక్కులు ఎలా చేయాలో ఆ విద్యలో ఆరితేరిన ప్రశాంత్ కిషోర్‌కు ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఈ మధ్య కొంతమంది యాత్రలకు పద నిర్దేశకత్వం ఆయనదే కనుక దానిని రక్తికట్టించే మహావిద్యలు ఆయనకు కొత్తేమీకాదు. జనామోదం పొందుతారనే ఆశిద్దాం. ●

# నిబంధనలు ఉల్లంఘిస్తే కఠినచర్యలు తప్పవు




గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త): రాబోయే దీపావళి పండుగకు బాణాసంచా విక్రయాల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు తెలిపారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ కు ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంప్రదాయబద్ధంగా పండుగను ఆనందంగా జరుపుకోవాలని, నివాసాల మధ్య అనుమతులు లేకుండా బాణాసంచా తయారీ కేంద్రాల్లో ఉన్నట్లయితే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్కు సమాచారం అందించాలని తెలిపారు. మండలంలో ప్రస్తుతం ఒక బాణాస%శీ%చా కేంద్రం ఉన్నదని, దాన్ని ఇప్పటికి పరిశీలించడం జరిగిందన్నారు. బాణాసంచా విక్రయాలకు అనుమతులు తీసుకోవాలని,లేనిచో వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. గ్రామ శివారులో నిబంధనలు ప్రకారం షాపుల వద్ద డ్రమ్ములతో వాటర్ ఇసుక తదితర నిబంధనల ప్రకారం విక్రయాలు జరుపుకోవాలని,మృత్యువాత పడిన సంఘటనలు ఉన్నాయని అటువంటివి జరగకుండా కుటుంబ సభ్యులతో ఆనంద ఉత్సవాలతో గడపాలని కోరారు. దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైగణేష్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే టిడిపిలోకి చేరికలు
## -మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గండేపల్లి అక్టోబర్ 16(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత తోనే పార్టీ టిడిపి పార్టీ లోనికి చేరుతున్నారని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన గండేపల్లి లో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలోను, రామయ్య పాలెంలో కోన పైడియ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ను, యల్లమిల్లి కి చెందిన సిఎం,మాదిరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలోను పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నెహ్రూ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహన్ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, యర్రంశెట్టి బాబ్జి, దిద్ది చిన్నశ్రీను తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంపేట, నూతిగూడెం గ్రామాల వరద బాధితులకు ఎ ఎస్ డి ఎస్ వితరణ




వి.ఆర్.పురం, అక్టోబర్ 16,ప్రభాతవార్త : మండలంలోని గుర్రంపేట, నూతిగూడెం గ్రామాల వరద బాధిత గిరిజనులకు ఆదివారం గుంజు స్వచ్ఛంధ సంస్ద సహాకారంతో, స్దానిక ఎ. ఎస్. డి. ఎస్ స్వచ్ఛంద సంస్ద ఆధ్వర్యంలో 288 కుటుంబాల వారికి రూ. 3. లక్షల రూపాయల విలువచేసే, బియ్యం, పప్పులు, ఇతరాత్ర ఆహార పదార్ధాలు, నిత్యవసర వస్తూవుల కిట్లను స్దానిక సర్పంచ్ వెట్టి లక్ష్మి, ఎం. పి. టి. సి పూనెం ప్రతీఫ్ కుమార్ చేతుల మీదుగా అందించారు. ఈ సంధర్భంగా ఎం. పి. టి. సి ప్రతీఫ్ కుమార్ మార్ మాట్లాడారు. జూలై, ఆగష్టు, సెప్టెంబర్ మాసాల్లో సంభవించిన గోదావరి వరదలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారన్నారు. వరదలు వచ్చిన నాటి నుండి నేటి వరకు ఎ. ఎస్. డి.ఎస్. సంస్ద ఇతర సంస్దల సహాకారాలతో, వరద బాదితులకు నిర్విరామంగా తమ వంతుగా సేవలందిస్తుండటం హర్శించదగ్గ విషయమన్నారు. వితరణగా అందిస్తున్న ఒక్కొక్క కిట్ సుమారు ధర సుమారుగా, రూ. 1050 రూపాయల విలువ చేస్తుందన్నారు. ప్రతీ కిట్ లో 10 కేజీల సన్న బియ్యం , రెండు జతల చెప్పులు, టిపొడి, దోమ తెర, పప్పులు, కారం ప్యాకేట్స్,పసుపు ప్యాకేట్స్, దుప్పట్లు, దిండ్లు తదితర వస్తువులున్నాయన్నారు. వరద బాదితులు ఎ. ఎస్. డి. ఎస్ సంస్థ వ్యవస్దాపకులు వి.గాంధీ బాబుకు అభినంధనలు తెలిపారు.

# జనశక్తి పార్టీలో చేరికలు



అమలాపురం,అక్టోబరు16,ప్రభాతవార్త : అమలాపురం లోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా నేషనలిస్ట్ జనశక్తి పార్టీ కార్యాలయంలో కందాల సూర్యనారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన కార్యక్రమం లో నేషనలిస్ట్ జనశక్తి పార్టీలో పలువురు కార్యకర్తలు చేరారు. జిల్లా అధ్యక్షులు దేవాదుల సూర్యనారాయణమూర్తి ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలకు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నేషనలిస్ట్ జనసేన శక్తి పార్టీ పార్టీ కార్యకర్తలు అందరూ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, రాష్ట్ర అధ్యక్షులు కడియం సూరిబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రజా సమస్యలపై రాబోయే రోజుల్లో పార్టీ తరఫున పోరుయాత్ర చేస్తామన్నారు. జిల్లాలోరోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉన్నాయి అని, అమలాపురం పార్లమెంటు సభ్యురాలు రోడ్ల పరిస్థితి పై గాలికి వదిలేశారని ఆమె నివాస ప్రాంతాలో రోడ్లు మెరుగ్గా ఉన్నాయని, మిగతా ప్రాంతంలో రోడ్ల అస్తవ్యస్తంగా ఉన్నాయని దేవాదుల ఆరోపించారు. నేషనలిస్ట్ జనశక్తి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పిలుపుమేరకు అమరావతి రైతులకు మద్దతుగా రాష్ట్రంలో ఒకే రాజధాని ఉండాలని, అది అమరావతి కావాలని, ఒకే రాజధాని ఉండాలని నేషనలిస్ట్ జనశక్తి పార్టీ కోరింది. ఈ కార్యక్రమంలో మోర్త శ్యామ్, మట్టపర్తి సాయిబాబా, దంగేటి రామకృష్ణ,శంకరపు సత్య ప్రసాద్, బొక్క రామకృష్ణ, పి వెంకటరమణ, గిడ్ల సురేష్, అకోండి కృష్ణ శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# విశాఖ అరెస్టు లకు జనసేన నిరశన.

అమలాపురం, అక్టోబరు16,ప్రభాతవార్త : విశాఖపట్నంలో జనసేన పార్టీ నాయకుల అక్రమ అరెస్ట్ లకు నిరసనగా అమలాపురంలో ఇన్చార్జ్ శెట్టిబత్తుల రాజబాబు ఆదేశాల మేరకు సీనియర్ నాయకులు సూదా చిన్నా ఆధ్వర్యంలో స్థానిక గడియార స్థంబం సెంటర్ లో జనసేన నాయకులు, వీర మహిళలు,జనసైనికులు నిరశన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ కార్యదర్శి మహాదశ నాగేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి సందాడి శ్రీనుబాబు,గోడిలంక సర్పంచ్ చిట్నీడి శ్రీదేవి శ్రీనివాస్,ఉపసర్పంచ్ కంకిపాటి వీరబాబు, సీనియర్ నాయకులు మోకా బాలయోగి,ముత్తాబత్తుల శ్రీను,ఉత్యాల మణమ్మ, చిక్కం సుధాసూర్యమోహన్, కుంపట్ల రమేష్,గొలకోటి వాసు,నల్లా వరలక్ష్మి,గోళ్ళ కమల,కారెం వెంకట్రావు,దంగేటి శ్రీహరి,మహ్మద్ షరీఫ్,పామర్తి నాయుడు,పొణకల ప్రకాష్,గొర్తి పవన్, వంగా నాయుడు,లంకె వెంకట్రావు,వలవల చిన్న,తోట కేశవరావు,మహ్మద్ షఫీ,కరీమ్ ఉల్లాబాబా,కటికిరెడ్డి బాబి,పోచినపెద్ద వెంకటేష్,కోటిపల్లి రాజు,పిండి గణపయ్య,తిరుమల రమేష్,అప్పన శ్రీను,వర్రే సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితుల సంశ్యల పరిష్కారానికై 19. న సిపిఎం ధర్నా



వి ఆర్ పురం, అక్టోబర్ 16,ప్రభాతవార్త : గోదావరి వరద బాదితుల సమశ్యల పరిష్కారం కోసం, 19. వ తేదిన సిపిఎం ఆద్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిర్వహించతలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రధం చేయాలని, సిపిఎం జిల్లా కమిటి సభ్యులు పూనెం సత్యనారాయణ, సిపిఎం మండల కార్యాదర్శి సోయం చిన్నబాబులు పిలుపు నిచ్చారు. ఆదివారం రేఖపల్లిలోని బొప్పిన భీమయ్య భవనంలో, ఆ పార్టీ మండల కమిటి సభ్యులు పంకు సత్తిబాబు అధ్యక్షతన పార్టీ ముఖ్య నేతల సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా సత్యనారాయణ, చిన్నబాబులు మాట్లాడారు. గోదావరి వరదలలో ముంపుకు గురైన గ్రామాలను రీ సర్వే చేయించాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజక్ట్ క్రింద భూములు కోల్పోయిన రైతులకు గతంలో ఎకరాకు రూ. 1. లక్షా ల్5 వేలు ఇచ్చిన భూములకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 3. లక్షల 85 వేలు ఇవ్వాలన్నారు. ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి రూ. 10. లక్షలు ఇవ్వాలన్నారు. ఇటివల సంభవించిన వరదలకు మునిగిన అన్ని గ్రామాలను 4.15 కాంటూర్ చేర్చి, తక్షణమే నష్ట పరిహారాలు చెల్లించి, పునరావాసం కల్పించాలన్నారు. లేని పక్షంలో ప్రభుత్వం పోలవరం నిర్మాణం పనులు ఆపాలన్నారు. పై డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న ధర్నా కార్యక్రమాన్ని, పార్టీలకు అతీతంగా ప్రజులు పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామగిరి సర్పంచ్ సంతోష్ కుమార్, పెద్దమట్టపల్లి ఎంపిటిసి పూనెం ప్రతీఫ్ కుమార్, సర్పంచ్ సవలం మారయ్య, సిపిఎం మండల నాయకులు గూటాల శ్రీనివాసరావు, తుర్రం బాబురావు, పొడిఎం శ్రీరామూర్తి తదితరులు పాల్గోన్నారు.

# వర్షం ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఏడీసీ, ఇతర అధికారులు




కాకినాడ సిటీ, అక్టోబర్ 16,(ప్రభాతవార్త) : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నీట మునిగిన ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొనేందుకు కాకినాడ నగర పాలక సంస్థ యుద్ధ ప్రాతిపధికన సహాయక చర్యలు చేపట్టింది. ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగం, రెవెన్యూ శాఖల సమన్వయంతో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఆదివారం ఉదయం నుంచి ముంపు ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టిసారించారు. కాకినాడ నగరంలోని సాంబమూర్తి నగర్, దుమ్ములపేట, పర్లోపేట, సంజయ్‌నగర్, స్వప్నీల్ కాలనీ, రేచర్లపేట తదితర ప్రాంతాల్లో నీరు నిలిచిపోయింది. ఈ పరిస్థితుల్లో కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ కృతికాశుక్లా, కమిషనర్ కె. రమేష్, ఏడీసీ సీహెచ్ నాగరసింహారావు, ఇతర అధికారులతో సహాయక చర్యలపై చర్చించారు. వర్షం కాస్త తగ్గుముఖం పట్టిన నేపధ్యంలో అధికారయంత్రాంగం అంతా ఆదివారం ఉదయం నుంచి రంగంలోకి దిగింది. కార్పొరేసన్ కమిషనర్ రమేష్ సూచన మేరకు ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు జనచైతన్యకాలనీ, సాంబమూర్తి నగర్, గాడేరు కెనాల్ ప్రాంతం, దుమ్ములపేట, పర్లోపేట ప్రాంతాలను తహసీల్దార్ వైహెచ్ఎస్ సతీష్, ఎంహెచ్ఓ డాక్టర్ పృధ్వీచరణ్‌తో కలిస పర్యటించారు. వర్షపునీరు తొలగించడంతో పాటు అక్కడి పారిశుధ్య పరిస్థితులను మెరుగుపర్చి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఆయా విభాగాధిపతులకు ఆదేశాలిచ్చారు. ఎస్ఈ పి.సత్యకుమారి ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ విభాగానికి చెందిన డీఈలు, ఏఈలు ప్రత్యేక డ్రైవ్ చేపట్టి సుమారు పది మోటార్ల ద్వారా వర్షపునీటిని తొలగించడం, ఐదు జేసీబీల సహాయంతో స్తంభించిన డ్రెన్లు, పేరుకుపోయిన చెత్తను తొలగించారు. మరోవైపు తీవ్రంగా నీట మునిగిన స్వప్నీల్ కాలనీతో పాటు మరికొన్ని ప్రాంతాలకు చేయూత స్వచ్ఛంద సంస్థ ద్వారా సుమారు 650 మందికి భోజన ఏర్పాట్లను చేశారు. అవసరమైతే వీరిని తరలించేందుకు పునరావాస కేంద్రాన్ని కూడా సిద్దం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థను చాలా వరకు మెరుగుపర్చడం వలన అనేక ప్రాంతాల్లో వర్షపునీటి సమస్య చాలా వరకు తొలగిందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా సోమవారం నాటికి సాధారణ పరిస్థితులు నెలకొంటుందన్నారు. ముందెన్నడూ లేనంత వర్షపాతం నమోదు కావడం వలన కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు తలెత్తాయన్నారు. ఏడీసీ సీహెచ్ నాగనరసింహారావు మాట్లాడుతూ మొత్తం నగరపాలక సంస్థ యంత్రాంగం అంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని, ప్రజలకు ఎక్కడ ఎటువంటి ఇబ్బంది ఉన్నా తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

# రూ. 5.41 లక్షల విలువైన సరుకు జప్తు, 8 మందిపై ఎఫ్ఐఆర్
## - జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ఉత్తర్వులు జారీ

కాకినాడ అక్టోబర్ 16, ప్రభాతవార్త బ్యూరో : పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వ, రవాణాబీ రైస్ మిల్లులు, పెట్రోలు బంకులు తదితరాలు నిబంధనల ఉల్లంఘనలకు సంబంధించి శనివారం నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6ఏ కింద తొమ్మిది మందిపై నమోదైన అయిదు కేసులను విచారించి, సీజ్ చేసిన సుమారు రూ. 5.41 లక్షల విలువైన సరుకును ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చినట్లు కాకినాడ జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ ఓ ప్రకటనలో తెలిపారు. సరుకు అక్రమ రవాణాకు ఉపయోగించిన ముగ్గురు వాహనదారులకు రూ. 17 వేలు జరిమానా విధించినట్లు వెల్లడించారు. ఎనిమిది మందిపై ఎఫ్ఐఆర్ నమోదుకు ఉత్తర్వులు ఇచ్చినట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై నిత్యవసరాల చట్టం-1955, సెక్షన్ 6 ఏ ప్రకారం కేసులు నమోదు చేసి, జాయింట్ కలెక్టర్ వారి కోర్టు ముందుంచుతారు. కేసుల్లో ప్రతివాదులను జాయింట్ కలెక్టర్ విచారించి.. తీసుకోవాల్సిన చర్యలకు, సీజ్ చేసిన సరుకులను ప్రభుత్వానికి జప్తు చేస్తూ ఉత్తర్వులు జారీచేస్తారు.

# బలభద్రపురం లో పేరుకు పోయిన చెత్త

ప్రభాత వార్త బిక్కవోలు అక్టోబర్ 16 : బిక్కవోలు మండలం బలభద్రపురం కెనాల్ రోడ్ ఒక డంపింగ్ యార్డు లా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. బలభద్రపురం స్మశానం సమీపంలో అర్ అండ్ బి రోడ్ కాలువ వైపు గ్రామంలోని చెత్త సంచులు తో వెయ్యడం మరియు పశువుల పెంట ట్రాక్టర్ లలో తెచ్చి కాలువ వైపు రోడ్ లో వెయ్యడం పైగా రోడ్ బెరం చేర్చి ఈ చెత్త వెయ్యడం వల్ల ఈ వర్షం కు తడిసి జారుడు గా మారడం వల్ల వాహన దారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. పైగా విపరీత మైన దుర్వాసన వచ్చి ఆ ప్రాంతం ఒక చెత్త డంపింగ్ యార్డ్ లా మారి పోయింది. రోడ్ పొడవునా సుమారు ఒక ఫర్లాంగ్ మేర ఈ విధంగా గ్రామంలో చెత్త వల్ల దుర్గంధ పూరితంగా మారిపోయింది. ప్రతి రోజు వివిధ డిపార్ట్ మెంట్ ల ఉన్నతాధికారులు ఈ రోడ్ పై ప్రయాణం చేసన్తానే ఉంటారు. పంచాయితీ అధికారులు కానీ,అర్ అండ్ బి అధికారులు కానీ ఈ విషయం పట్టించుకోక పోవడం విశేషం. గ్రామ సరిహద్దు లలో పేరుకు పోయిన చెత్తను తొలగించి ప్రజల ఆరోగ్యం,ప్రయాణికుల ప్రాణాలు కాపాడవలసింది గా గ్రామస్తులు కోరుతున్నారు.



# అయ్యప్ప పీఠాన్ని దర్శించుకున్న జ్యోతుల నవీన్



గండేపల్లి అక్టోబర్ 16 (ప్రభాతవార్త): మండల కేంద్రమైన గండేపల్లి పంచాయతీ కార్యాలయం ఎదురుగా నూతనంగా నిర్మించిన అయ్యప్ప స్వామి పీఠాన్ని ఆదివారం కాకినాడ తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా జ్యోతుల నవీన్ కుమార్ మాట్లాడుతూ తక్కువ సమయంలో అయ్యప్ప స్వామి ఆలయ నిర్మాణం చేపట్టడం, తద్వారా మాలాధారణ దర్శించిన వారికి ఇబ్బంది కలగకుండా, పీఠంతో పాటు భోజన సదుపాయం కల్పించడం పట్ల ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఈ నిర్మాణానికి కృషి చేసిన స్వాములకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కోర్పు సాయితేజ,బొల్లం రెడ్డి రామకృష్ణ ,వెంపాటి సతీష్, సాని పిని తారకం, వెంపాటి రాజు, ఇప్పర్ల బాబి,రెడ్డి సుబ్బారావు,చాగంటి సత్యనారాయణ, ఆళ్ళ సత్తిబాబు, ముంగర సూర్యారావు, చిటికెల కన్నబాబు, వెంపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాధికార సభను విజయవంతం చేయాలి



అంబాజీపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త : బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 30న తిరుపతిలో నిర్వహించే రాజ్యాధికార సభను పి.గన్నవరం నియోజకవర్గం లోని ప్రతీ నాయకుడు, కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు కాండ్రేగుల నరసింహం, ఉపాధ్యక్షుడు జిత్తు సత్యనారాయణ పిలుపు నిచ్చారు. అంబాజీపేటలో బీఎస్పీ కార్యాలయం వద్ద పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు జంగా కృష్ణమూర్తి అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యాధికార సభ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో బిఎస్పీ నియోజవర్గ కన్వీనర్ లు కుసుమ వెంకటేశ్వరరావు, గెడ్డం రాజేష్, నాయకులు తాడి రాంబాబు, మాగాపు ఈశ్వరరావు, ములపర్తి చందు, తాడి రమేష్, నేలపూడి లెనిన్, ఉప్పే శ్రీనివాస్,కొట్టాల నరసింహమూర్తి, కొంబత్తుల గోవిందరాజులు,పినిపే సత్య ప్రసాద్, కొంబత్తుల వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.

# జనసేన నాయకులు అరెస్టుకు నిరసనగా ధర్నా



శంఖవరం అక్టోబర్ 16 ప్రభాతవార్త : జనసేన అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ వైజాగ్ లో నిర్వహించబోయే జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు నోవటల్ హెూటల్ దగ్గర పోలీసుల్ని మోహరించి , జనసేన నాయకుల్ని అరెస్ట్ లకు నిరసనగా జనసేన నాయకులు కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ అప్రజాస్వామిక అరెస్టులకు పాల్పడిన వైసీపీ ప్రభుత్వ వైఖరికి నిరసనగా ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ వరుపుల తమ్మయ్యబాబు పిలుపు మేరకు నియోజకవర్గ జనసేన నాయకులు ,కార్యకర్తలు ధర్నా కార్యక్రమం చేప్పట్టారు. జిల్లా కార్యదర్శి నల్లల రామకృష్ణ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరూ చట్టాల్ని, రాజ్యాంగాన్ని గౌరవించాలని, కానీ ఈ అధికార వైసీపీ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అప్రజాస్వామికంగా మా నాయకుల అరెస్టును బే షరతుగా విడుదల చేయాలని మా సహనాన్ని పరీక్షించొద్దన్నారు ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండల అధ్యక్షుడు పెంటకోట మోహన్ సమన్వయకర్త పెంటకోట చంటిబాబు ఏలేశ్వరం మండల ఉపాధ్యక్షులు పలివేల వెంకటేశు నియోజకవర్గం యువ నాయకులు పరుపుల సాయికిరణ్ జనసేన నాయకులు కాసు బ్రహ్మానందం సోషల్ మీడియా కోఆర్డినేటర్ గంగిరెడ్డి మణికంఠ నియోజకవర్గ జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.

# సమాజ సేవా చేయడమే వాసవి క్లబ్ లక్ష్యం

భీమవరం అక్టోబర్ 16(ప్రభాతవార్త ) : సమాజ సేవా చేయడం, తోటివారికి మేము ఉన్నామని భరోసా ఇస్తూ అండగా ఉండటమే వాసవి క్లబ్ లక్ష్యమని ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దాసా సందేష్ అన్నారు. భీమవరం త్యాగరాజ భవనంలో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ విజయమణి వైభవం కార్యక్రమాన్ని నిర్వహించారు. రీజనల్ చైర్మన్ కనగర్ల విజయ రామకృష్ణ, రీజనల్ ప్రథమ మహిళ కనగర్ల నాగమణిలు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో సందేష్ మాట్లాడుతూ 20 ఏళ్లుగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ గా పలు సేవా కార్యక్రమాలను చేస్తుందని, సుమారు 2 లక్షల మందికి సరస్వతి పథకం కింద పుస్తకాలను అందించడం జరిగిందని అన్నారు. ప్రతి ప్రభుత్వ పాఠశాల, కళాశాలలో ఉచితంగా మెడికల్ కిట్స్ ను, పేదవారికి ఆర్థిక సహాయం అందిస్తున్నామని తెలిపారు. వీటితోపాటు మరెన్నో సేవా కార్యక్రమాలను వాసవి క్లబ్ ద్వారా చేస్తున్నామని తెలిపారు. ముందుగా మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులతో పాటు 19 క్లబ్ సభ్యులను సత్కరించారు. అనంతరం నిర్వహించిన మెగా హౌసిలోని విజేత కోట సుబ్బరత్నంకు డైమండ్ ముక్కు పుడకను ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ దాసా సందేష్, రామకృష్ణ నాగమణిల చేతుల మీదుగా అందించారు. రీజనల్ సెక్రటరీ గుడిపాటి పురుషోత్తం, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ పువ్వాడ సత్యనారాయణ మూర్తి,



ట్రెజరర్ దేవకి రవికుమార్, ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పైడిమర్రి ఆనంద్ కుమార్, వాసవి క్లబ్ అధ్యక్షులు నూలి ప్రసాద్, మావుళ్ళమ్మ దేవస్థానం చైర్మన్ మానేపల్లి నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ కారుమూరి సత్యనారాయణ మూర్తి, మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాస్, బొండా రాంబాబు, గుండు సుమూర్తి, కొత్త శ్రీనివాస్, పిఅర్ కే, మానేపల్లి వెంకన్నబాబు, సంకా బాబు, అనంతపల్లి సుబ్బారావు, గుండు సుధీర్, కోట్ల నాని తదితరులు పాల్గొన్నారు.

## జనవాణి కార్యక్రమాన్ని అడ్డుకోవడం సిగ్గుచేటు చిర్రి బాలరాజు

జీలుగుమిల్లి, అక్టోబర్ -16, ప్రభాతవార్త: విశాఖపట్నంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన జనవాణి వైకాపా ప్రభుత్వం అడ్డుకోవడం సిగ్గుచేటని ఆ పార్టీ పోలవరం నియోజకవర్గ ఇంచార్జ్ చిర్రి బాలరాజు విమర్శించారు. ఆదివారం మండలంలోని బర్రింకలపాడు గ్రామంలో ఆయన నివాసం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జనవాణి కార్యక్రమానికి వైకాపా ప్రభుత్వంతోపాటు పోలీసులు కూడా అడ్డుకోవడం ప్రజాస్వామ్య విరుద్ధమని అన్నారు. జనవాణి కార్యక్రమం నిర్వహించేందుకు గత మూడు నెలల క్రితమే ఏర్పాట్లు చేసుకున్నామని అన్నారు. ప్రజా సమస్యలను ప్రశ్నిస్తామని భయంతోనే వైకాపా ప్రభుత్వం జనవాణి కార్యక్రమాన్ని జరగనీయకుండా అడ్డుకుందని అన్నారు. జనసేన ఎల్లప్పుడు ప్రజల కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతుందని అన్నారు. తమ సభలకు సమావేశాలకు ఇలాగే అడ్డు తగిలితే రానున్న రోజుల్లో వైకాపా ప్రభుత్వానికి ప్రజలు గట్టిగా బుద్ధి చెప్తారని అన్నారు. తమపై పెట్టే దృష్టి ఏదో ప్రజా సమస్యలపై పెట్టాలని వైకాపా నాయకులకు హితవు పలికారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని అన్నారు. వైకాపా ప్రభుత్వంలో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, అభివృద్ధి అంతా శూన్యం అని



విమర్శించారు.రానున్న ఎన్నికల్లో వైకాపా ఒక్క సీటు కూడా గెలవదని జోస్యం చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి పాదయాత్రను అడ్డుకొని ఉంటే నేడు ముఖ్యమంత్రి కాగలిగే వారా? అని ప్రశ్నించారు. ప్రజా సమస్యలపై పోరాడే ప్రతిపక్షాలను అధికార పార్టీ నిలువరించడం సరైన పద్ధతి కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు చిర్రి రాంపండు, పసుపులేటి రాము, సరియం ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్

నరసాపురం - ప్రభాతవార్త : రైతు భరోసా కేంద్రంలో ఈకెవైసి అయిన తీరును జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి ఆకస్మికంగా తనికీచేసి పరిశీలించారు. పాలకొల్లు మండలంలోని శివదేవుని చిక్కాలలో రైతు భరోసా కేంద్రాన్ని ఆమె ఆదివారం పరిశీలించారు. ఈకెవైసి సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈకెవైసి పూర్తిచేసుకోని రైతులకు రైతు భరోసా వంటి పథకాలు అందవని స్పష్టంగా తెలియజేయాలన్నారు. దాళ్వా ఆరంభం కానున్నందున అవసరమైన ఎరువులు, పురుగు మందులు, నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచుకోవడానికి కసరత్తు చేయాలన్నారు. ఎక్కడా ఎలాంటి లోటు రాకూడదన్నారు. వివిధ రికార్డులను ఆమె తనిఖీ చేసారు. జె.డి. వెంకటేశ్వర్లు, ఎ.డి. రహీం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈకెవైసి గడువు ఈ రోజుతో ముగుస్తుంది.

## మహిళా సాధికారత కై కృషి... హోమ్ శాఖ మంత్రి డా. తానేటి వనిత



తాళ్ళపూడి అక్టోబర్16 (ప్రభాతవార్త) : తమ ప్రభుత్వం మహిళ పక్షపాత ప్రభుత్వమని, మహిళలు తమ కాళ్లపై నిలబడి ఆర్థికంగా నిలదొక్కుకోవాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని, రాష్ట్ర హోమ్ శాఖ మంత్రి డా. తానేటి వనిత అన్నారు. గడప గడప కార్యక్రమానికి గజ్జరం గ్రామానికి ఆదివారం విచ్చేసారు.ఈ సందర్భం గా సెల్ఫ్ హెల్ప్ గ్రూప్స్ తో మాట్లాడారు. అనంతరం చెత్త రిక్షా ల పంపిణీ జరిగింది.గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై దృష్టి సారించాలని రాష్ట్ర హోమ్ శాఖా మంత్రి అన్నారు. గజ్జరం హై స్కూల్ వద్ద జరిగిన ఓ కార్యక్రమం లో ఆయా గ్రామాల నాయకుల సమక్షం లో రిక్షాలను మంత్రి పంపిని చేశారు. ప్రభుత్వం ప్రత్యేకించి శానిటేషన్ రిక్షాలు తడి చెత్త పొడి చెత్త సేకరణకు ప్లాస్టిక్ డబ్బాలను సరఫరా చేస్తోందని అన్నారు. మొత్తం 23 రిక్షాలను పంపిణీ చేశారు. కార్యక్రమం లో జెడ్పి వైస్ చైర్మన్ పోసిన శ్రీ లేఖ, ఎంపీడీఓ రాజ శేఖర్, ఈ ఓపీఆర్డీ వీరన్న, పలు గ్రామాల కార్యదర్సులు, సర్పంచులు పాల్గొన్నారు. గడప గడప 45 రోజు కార్యక్రమానికి స్థానిక నాయకులు వల్లభని శ్రీహరి అద్వర్యం లో మండల వైకాపా నాయకులు కాకర్ల వెంకటేశ్వర్రావు తదితరులు వెంట రాగా పర్యటించారు.

# జనసేన నాయకులను విడుదల చేయాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** విశాఖపట్నంలో అరెస్టు చేసిన జనసేన రాష్ట్ర, జిల్లా నాయకులను ప్రభుత్వం, పోలీసులు బేషరుతుగా విడుదల చేయాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ఆదివారం సాయంత్రం జంగారెడ్డిగూడెం బస్టాండ్ ఎదురుగా ఉన్న డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. విశాఖలో అరెస్టు చేసిన జనసేన నాయకులను బేషరతుగా ప్రభుత్వం, పోలీసులు విడుదల చేయాలని డాక్టర్ బీఆర్.అంబేడ్కర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జనసేన చింతలపూడి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మేకా ఈశ్వరయ్య మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ విశాఖపట్నంలో తలపెట్టిన మూడ్రోజులు కార్యక్రమాన్ని భగ్నం చేయడానికి పోలీసులను ఉపయోగించి రాష్ట్ర, జిల్లా నాయకులను అర్ధరాత్రి నుంచి తీవ్రమైన నిర్బంధానికి గురి చేసి అరెస్టులు చేయడం దారుణమన్నారు. చివరకు పవన్ కళ్యాణ్ విశ్రాంతి తీసుకొంటున్న నోవాటెల్ చుట్టూ పోలీసులతో దిగ్బంధం



చేయడాన్ని ఖండించారు. గురుజు ఉమామహేశ్వరి, ఆకుల రాకేష్, సస్త్రక్ పీరూ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతల నాని, పులి శివ, సుధీర్, చంటి, కోసూరి కనకమహాలక్ష్మి, మండల, పట్టణ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం పట్టణంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు.

# టీడీపీలో రాజీనామాలు పరంపర

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గానికి టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా మద్దిపాటి వెంకట్రాజును పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు నియమించడంతో ఆదివారం నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు తమ పదవులకు రాజీనామాలు సమర్పిస్తున్నామని ప్రకటించారు. గత మూడేళ్ళ నుంచి నియోజకవర్గం టీడీపీ ఇన్‌ఛార్జ్‌గా మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పదవిలో ఉంటూ నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, ప్రజాసమస్యల పరిష్కారానికి ఇతోధికంగా కృషి చేశారు. శనివారం రాత్రి చంద్రబాబు ఈయన స్థానంలో మద్దిపాటి వెంకట్రాజును నియమించడంతో పలువురు నాయకులు ఈ నిర్ణయానికి ఆమోదం తెలపకుండా పదవులకు రాజీనామాలు సమర్పించడం చర్చనీయాంశమైంది. పదవులకు రాజీనామాలు చేసిన వారిలో వివిధ హోదాల్లో ఉన్న గన్నిన సుబ్బారావు, చాపల నాని, కోడూరి రవి, కొయ్యలమూడి నాగార్జున, మండ శ్రీనివాసరావు (ఎంఎస్), ఉప్పు సురేష్, ఆలపాటి సుభాష్‌చంద్రబోస్, సవలం రామకృష్ణ, శ్రీను తదితరులు ఉన్నారని సమాచారం. వీరంతా పార్టీకే కాకుండా పదవులకే రాజీనామా చేయడం విశేషం.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త

## సాగుకు సాయం .. రైతుకు ఊతం

ప్రభాతవార్త-ఏలూరు : అవసరమైన పెట్టు బడికి ప్రభుత్వం భరోసా కల్పిస్తోంది. వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ ' పథకంలో భాగంగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెండవ విడత సాయాన్ని రైతుల ఖాతాల్లో సోమవారం జమ చేయనుంది. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 2019 నుంచి క్రమం తప్పకుండా ఈ పథకం అమలు చేస్తోన్నారు. సాగు అవసరాలకు అన్నదాతలు అప్పులు చేయా ల్సిన అవసరం లేకుండా వైఎస్సార్ రైతు భరోసా పథకం కింద ఏటా రూ .12,500 పెట్టుబడి సాయం ఇస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు . తరువాత దీనిని రూ .13,500 కు పెంచారు. ఏటా మూడు దఫాలుగా దీనిని అందజేస్తున్నారు. ఈ ఏడాది రైతు భరోసాలో భాగంగా 4వ ఏడాది (2022-23)తొలి విడతగా మే నెలలో జిల్లాలో 1,80,305 మంది రైతులకు రూ.99.48 కోట్లు వారీ ఖాతాలకు జమ చేశారు. ఈ ఏడాదికి సంబంధించి రెండవ విడత కింద ఈనెల 17 వ తేదీన 1,94,162 మంది రైతులకు రూ.88.31 కోట్లు రైతు ఖాతాల్లో నేరుగా జమ చేయనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి నంద్యాల జిల్లా ఆళ్ళగడ్డ నుంచి వైఎస్సార్ రైతు భరోసా %--% పీఎం కిసాన్ రెండో విడత నగదు బదిలీని బటన్ నొక్కి రైతుల ఖాతాల్లో విడుదల చేస్తారని జిల్లా వ్యవసాయశాఖ అధికారి వై.రామకృష్ణ పేర్కొన్నారు . ఈనెల 17 న జిల్లాలోని పెదపాడు మండలంలో రైతు భరోసా , పీఎం కిసాన్ సొమ్ము విడుదల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు . జిల్లా వ్యాప్తంగా ఈ ఏడాది రెండో విడత ద్వారా 1,94,152 మంది రైతులకు రూ .88.31 కోట్లు లబ్ధి చేకూరుతుందన్నారు .

## రాష్ట్ర ప్రధమ ర్యాంకర్ సత్య ప్రసాద్ కు అభినందన

భీమవరం అక్టోబర్ 16(ప్రభాతవార్త ) : ఈ సంవత్సరం అంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన ఏ.పి. పి.జి. సెట్ లో భౌతిక శాస్త్ర విభాగంలో, డి.యన్.ఆర్.కళాశాల విద్యార్థి డి.సత్య ప్రసాద్ రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గ అద్యక్షులు గోకరాజు వెంకట నరసిం హ రాజు మరియు కార్యదర్శి గాదిరాజు సత్యనారాయణ రాజు (బాబు) సత్యప్రసాద్ ను అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులు ఇటీవల వెలువడిన పిజీ సెట్ ఫలితాల్లో డి.యన్.ఆర్ విద్యర్థులు సత్తా చాటారనీ, వారిలో సత్య ప్రసాద్ రాష్ట్ర ప్రథమ ర్యాంకు సాధించి కళాశాల ఖ్యాతిని పెంచారన్నారు. అదే విధం గా సత్య ప్రసాద్ లాంటి విద్యార్థులకు శిక్షణ నిస్తున్న బౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు అభినందనీయులన్నారు. ఈ సందర్భం గా సత్య ప్రసాద్ కు రూ.3000/- నగదు ప్రొత్సాహాన్ని అందజేసి, భవిష్యత్తులో కళాశాల యాజమాన్యం తరపున అవసరమైన సహాయ సహకారాలు



అందిస్తామని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ జి.మోజెస్ మాట్లాడుతూ, సత్యప్రసాద్ కృషి, పట్టుదల తో లక్ష్యాన్ని చేరిన విధాన విద్యార్థులందరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఈ కార్యక్రమం లో పాలకవర్గ ఉపాధ్యక్షులు సీ హెచ్ బోస్ రాజు, వైస్ ప్రిన్సిపాల్ సీ హెచ్ జె సోమ రాజు, భౌతిక శాస్త్ర విభాగాధిపతి డా.యం.సత్యవాణి, అధ్యాపకులు డా.యం.వి.యస్.ప్రసాద్, డా.యన్.ఉదయ శ్రీ, కెప్టెన్ డా. ఎ. వీరయ్య, జి.శ్రీ లక్ష్మి తదితరులు పాల్గొని అభినందించారు.

# బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త : బాలికలకు 18 ఏళ్ళ లోపు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, అటువంటి వివాహాల విసయంలో విద్యార్థినులు జాగరూకతతో ఉండాలని పలువురు న్యాయవాదులు సూచించారు. జంగారెడ్డిగూడెం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక డాక్టర్ బీఆర&.అంబేడ్కర్ సాంఘీక బాలికల గురుకుల పాఠశాలలో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో బాల్య వివాహాలను అడ్డుకునే విధానాలను విద్యార్థినులకు వివరించారు. త్వరలోనే ప్రభుత్వం బాలికల వివాహ వయస్సు 21 ఏళ్ళకు పెంచే ఉద్దేశ్యం ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు అచ్యుత శ్రీనివాసరావు, మేకల రామ్మోహన్‌రావు, మాదేపల్లి క్రాంతికుమార్, ఏవివి.భువనేశ్వరి, కళాశాల ప్రిన్సిపల్ పి.అరుణ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్ అండ్ ఆర్ మిగులు భూముల్లో జామాయిల్ చోరీ
## రెవెన్యూ సిబ్బందిపై పలు అనుమానాలు

జీలుగుమిల్లి, అక్టోబర్ -16, ప్రభాతవార్త: మండలంలోని పి నారాయణపురం రెవిన్యూ పరిధిలో ప్రభుత్వం సేకరించిన మిగులు భూమిలో జామాయిల్ పంట ఆదివారం ఎత్తుకెళ్లిన సంఘటన చోటు చేసుకుంది. వివరాలు ప్రకారం .గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 61 లో మూడు ఎకరాల 30 సెంట్ల ప్రభుత్వం మిగులు భూమి ఉంది ఈ భూమిలో జామాయిల్ పంట పెరుగుతుంది. పక్వానికి వచ్చిన జామాయిల్ బాదులను మండలంలో రౌతు గూడెం కి చెందిన ఒక వ్యక్తి గత నాలుగు రోజుల నుండి నరికి తరలించకపోతున్నట్లు పి అంకంపాలెం చెందిన బాలు అనే వ్యక్తి గుర్తించి సమాచారం అందించాడు.విషయం తెలుసుకున్న పి అంకంపాలెం గ్రామ రెవెన్యూ అధికారి నరికిన జామాయిల్ పంటను పరిశీలించారు మిగులు భూములు జామాయిల్ పంట అక్రమ నరికివేతపై వీఆర్వో ను వి వరణ కోరగా జామాయిల్ పంట తరలిస్తున్న ట్రాక్టర్లు గుర్తించమని ఇందుకు బాధ్యులైన వారిపై కేసు పెడతామని తెలిపారు.

**రెవెన్యూ అధికారిపై అనుమానాలు:**

జామాయిల్ పంట .పట్టపగలు గుట్టు చప్పుడుకాకుండా తరలించకపోవడంపై గ్రామ రెవెన్యూ అధికారి పై ప్రజలు పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజుల నుండి పంటను ట్రాక్టర్ పై యదేచ్చగా తరలించకపోతున్న గ్రామ రెవెన్యూ అధికారి అటువైపు కన్నెత్తి కూడా చూడటం లేదని ప్రజలు విమర్శలు వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికే తరలించిన జామాయిల్ పంట విలువ లక్ష రూపాయల వరకు ఉంటుందని స్థానిక ఎంపీటీసీ నాలి శ్రీనివాసరావు ప్రభాతవార్తకు తెలిపారు.మిగులు భూముల్లో పంటపై మొదటి నుండి ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ఇకనైనా మిగులు భూములు వాటిలో పండే పంటలపై రెవిన్యూ అధికారులు పూర్తిస్థాయి రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజల కోరుతున్నారు.



# గాంధీ భవన్ పునర్నిర్మాణానికి కృషి చేస్తా...!

నిడమర్రు, అక్టోబరు 16, ప్రభాతవార్త: గాంధీ భవన్ పునర్నిర్మాణానికి, మూర్తిరాజు కలలు సాకారం చేయడానికి స్మారక నిధి ఏర్పాటుకు ప్రభుత్వంతో సంప్రదిస్తానని ఏపీ గాంధీ స్మారక నిధి వైస్‌చైర్మన్ డి.చక్రపాణి (ఐఏఎస్) అన్నారు. ఆదివారం నిడమర్రు మండలం పెదనింద్రకొలను గ్రామంలోని మహాత్మాగాంధీ భవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ గాంధీ భవన్ నిర్మాణం ఎంతో బాగుందని, గాంధీజీ ఆశయాలతో యువత ముందుకువెళ్ళడం అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వోదయ మండలి ప్రధాన కార్యదర్శి ఇందుకూరి ప్రసాదరాజు, సంయుక్త కార్యదర్శి సాగిరాజు జానకీరామరాజు తదితరులు పాల్గొన్నారు.

# దారులన్నీ ఏరులే



నరసాపురం – ప్రభాతవార్త : వర్షం తీరు దారీ తెన్ను లేకుండా ఉంది.ఏ రోడ్డు చూసినా మడుగే. గ్రామాల్లో పరిస్థితి మరీ ఘోరం. రోడ్లు ఎక్కడచూసినా వాననీటితో నిండివున్నాయి. అడుగుతీస్తే మడుగులోనే అన్నట్లుగా పరిస్థితి మారింది. వర్షాలు లేనప్పుడు కనీసం గోతులు గొప్పులు కనబడేవి. ఇప్పుడు వాటిని వర్షం నీరు నింపేయడంతో ప్రమాదాలు కూడా పెరిగాయి. తెలియని కొత్త రోడ్లల్లో వాహన చోదకులు ప్రయాణించాలంటే హడలిపోతున్నారు. కొన్ని ప్రమాదాలు ప్రాంణాంతకంగావుంటున్నాయి. ఏ మాత్రం వాహనం జారినా పోటెత్తిన మురుగు కాలువల్లోకి పంటకాలువల్లోకి దూసుకుపోవడంతో జల సమాధి అవుతున్నారు. సాధారణంగా వర్షాకాలం సెప్టెంబర్‌తో నెమ్మదిస్తుంది. జూన్ నుంచి వరుసగా వరదలు వానలు తుపానులు అన్నట్లుగా వాతావరణం ఈ ఏడాది పీడిస్తోంది. పోలవరం నుండి బియ్యపుతిప్ప వరకు గోదావరి పరివాహక ప్రాంతంలో పంటలు దాదాపు లేనట్లే. గోదావరి గట్లు వెంబడి గల మురుగు కాలువలు పూడిపోవడంతో వాననీరు పోటెత్తి గోదావరిలోకి దిగడంలేదు. ఫలితంగా చేలలో నీరు బయటకు రావడంలేదు. నరసాపురం యలమంచిలి ఆచంట మండలాల్లో మురుగు కాలువలు దయనీయంగా మారడంతో ఇక్కడి చేలు చేపలు రొయ్యలు సాగుచేయని చెరువులుగా మారిపోయాయి. సార్వా పంట ఎటూలేదంటే దాళ్వా పంటకు దారి కనబడడంలేదు. ఇప్పటికి చేను ఆరివుంటే దమ్ములు చేసుకోవడానికి దాళ్వా ఆకుమడులుకు పదును చేకూరేది. కానీ ఈ వారంలోనే ప్రతి మండలంలోనూ 30 సెం.మీ తక్కువ కాకుండా నమోదైంది. ఈ పరిస్థితిలో ఈ మండలాల్లో దాళ్వా పంటకు అవకాశం ఉంటుదానే అనుమానం రోజురోజుకూ బలపడుతోంది. నవంబర్ మొదటి పక్షంలో భారీ తుపానులున్నాయని వాతావరణ శాఖ ఇప్పటికే హెచ్చరించింది. అంటే నవంబర్ నెలాఖరుకు గానీ పరిస్థితి అదుపులోకి రానట్లు కనబడుతోంది. ఈ వారంలో నైరుతి రుతుపవనాలు ముగుస్తాయి. నెలాఖరుకు ఈశాన్య రుతుపవనాలు మొదలౌతాయి. నైరుతి జిల్లాను నీటిలో ముంచివుంచింది. ఈ శాన్య రుతుపవనాలు ఏ మేరకు రైతులను గట్టెక్కిస్తాయో చూడాలి. అటు దారులు ఇటు బ్రతికే మాగాణులు సైతం నీటమునిగిపోవడంతో డెల్టా జనం రోజురోజుకూ పెరుగుతున్న వానలతో అల్లాడిపోతున్నారు.

# బాల్య వివాహాలు నేరం ఘోరం



నరసాపురం – ప్రభాతవార్త : బాల్య వివాహాలు చేయడం చేసుకోవడం చట్టరీత్యా నేరమని పెళ్లి వయస్సు రాకుండా బాలికలను వివాహితులుగా చేస్తే వారి జీవితం ఘోరంగా మారుతుందని మానసిక శారీరక సమస్యలు వస్తాయని మండల న్యాయసేవా సంస్థ చైర్మన్ పదవ అదనపు జిల్లా జడ్జి పి. విజయ దుర్గ హెచ్చరించారు. ఆదివారం మున్సిపల్ ఆఫీసు మెప్మా కార్యాలయంలో జరిగిన న్యాయవిజ్ఞాన సదస్సులో బాల్య వివాహాలపై అవగాహన కల్పించారు. ఇందుకు సంబందించిన చట్టాలను తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీ జరిపారు. సీనియర్ సివిల్ జడ్జి వై. శ్రీనివాసరావు, జడ్జిలు వి. గౌరీ శంకరరావు, కె. శ్రీనివాస్, బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ వై.డి. ఫణికర్, జి. శివాజి చక్రవర్తి, ఎన్ శ్రీనివాసరావు, కె. సి.హెచ్ పద్మజ, టౌన్ ఎస్సై సుధాకర్‌రెడ్డి, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ తీరుకు జనసేన నిరసన



నరసాపురం – ప్రభాతవార్త : వైజాగ్‌లో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలపై పోలీసుల తీరును అక్రమ అరెస్టులను నియోజకవర్గ జనసేన నాయకులు ఖండించారు. నిరసనగా అర్ధనగ్న ర్యాలీ జరిపారు. అధికారపార్టీకి వంతపాడుతూ ప్రజాస్వామ్యాన్ని కూనిచేయడం తగదని నాయకులను వెంటనే విడుదలచేయాలని డిమాండ్ చేసారు. కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపీకృష్ణ, జక్కం వెంకటస్వామి బాబ్జి, బందెల రవీంధ్ర, వలవల నాని, గంటా కృష్ణ, వాతాడి రమేష్, నిప్పులేటి తారకరామారావు, కోపల్లి శ్రీను, ఉప్పులూరి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# టి.వి.ఆర్‌కు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్

నరసాపురం – ప్రభాతవార్త : న్యాయవాది తంగెళ్ళ వెంకటేశ్వరరావుకు నరసాపురం మున్సిపాలిటీకి చెందిన స్టాడింగ్ కౌన్సిల్ న్యాయవాదిగా నియామకం జరిగింది. మర్యాదపూర్వకంగా ఆయన మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, కౌన్సిలర్ జయరాజు దంపతులను కలసి పుష్పగుచ్ఛం ఇచ్చారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మున్సిపాలిటీకి సంబందించి కోర్టుల్లో గల పెండింగ్ కేసులను పరిష్కరించాలని త్వరితగతిని వాటిని పూర్తిచేసి మున్సిపాలిటీకి రావల్సిన ఆదాయాన్ని రాబట్టాలని తద్వారా మున్సిపల్ ఆదాయాన్ని పెంచాలని కోరారు. మున్సిపాలిటీకి సపంబందించిన కేసుల విషయంలో సిబ్బంది నుంచి తగిన సహాయాన్ని అందిస్తామన్నారు. టి.వి.ఆర్ వెంట బార్ అసోసియేషన్ అధ్యక్షులు కామన బాల సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ఎలిజాను పరామర్శించిన సర్పంచ్



తాడేపల్లి శాంతారావు.. లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 16 ..చింతలపూడి నియోజకవర్గ శాసనసభ్యులు ఎలీజా ,హైదరాబాద్ లో తమ నివాసంలో పరామర్శించిన లింగపాలెం మండల వై.సి.పి నాయకులు చింతలపూడి నియోజకవర్గ శాసన సభ్యులు గౌ శ్రీ ఉన్నమట్ల.ఎలీజా ఇటీవల కాలంలో అనారోగ్య కారణంగా సర్జరీ చేయించుకుని హైదరాబాద్ లోని తమ నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఆయనను పరామర్శించడానికి లింగపాలెం మండలం భోగోలు గ్రామ పంచాయతీ సర్పంచ్ తాడేపల్లి.శాంతారావు,బొంతు.లింగారావు,బొంతు.నరసింహారావుతదితర వై.సి.పి నాయకులు పరామర్శించారు

# శరవేగంగా ఆలయ నిర్మాణం



కొయ్యలగూడెం, అక్టోబర్ -16, ప్రభాతవార్త: మండల కేంద్రం కొయ్యలగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత మదన గోపాల స్వామి ఆలయ నిర్మాణం శరవేగంగా సాగుతోంది. సుమారు కోటి రూపాయల వ్యయంతో ఆలయం రూపుదిద్దుకుంటుండగా ఆలయ గోపుర పనులు తుది మెరుగులు దిద్దుకుంటున్నాయి. ద్రాక్షారామం నుండి విచ్చేసిన ప్రత్యేక శిల్పులు గోపుర నిర్మాణంలో పాలు పంచుకోనున్నారు. గోపుర ప్రాకారం చుట్టూ వైష్ణవ సాంప్రదాయ రీతిలో దేవతామూర్తులు, క్షేత్రపాలకుల విగ్రహాలను శిల్పులు చెక్కనున్నారు. ధనుర్మాసంలో ఆలయ ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చురుకుగా నిర్వహిస్తున్నట్లు పాలకమండలి అధ్యక్షులు మద్దు గోపి పేర్కొన్నారు.

# దీపావళి బాణాసంచా షాపు ప్రారంభం



భీమవరం అక్టోబర్ 16(ప్రభాతవార్త )జిల్లాసహకార మార్కెటింగ్ సొసైటీ అధ్వర్యంలోఆదివారం ఏర్పాటు చేసిన దీపావళి బాణా సంచా దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, డిసిఎంఎస్ చైర్మన్ వెంద్ర వెంకట స్వామికార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ పివి ఎల్ నరసింహరాజు, ఎంపిపి పేరిచర్ల విజయ నరసింహరాజు, ఎఎంసి మాజీ చైర్మన్ ఏఎస్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్నేహవారధి రోటరీ సంస్థ



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : ప్రపంచ వ్యాప్తంగా ఆచార, సాంప్రదాయాలు, సంస్కృతులు, సాహిత్య సంపద ముఖ్యంగా వాతావరణ పరిస్థితుల మధ్య సమాజ సేవ ద్వారా ఒకే కుటుంబం అందరిని కలిపి ఉంచి నిస్వార్థ ఉమ్మడి లక్ష్య సాధన దిశగా మార్గం చూపే స్నేహవారధి అంతర్జాతీయ రోటరీ సంస్థ అని ఆ సంస్థ గవర్నర్ ఎలక్ట్ (2024) రావూరి వెంకటసుబ్బారావు (దత్త) అన్నారు. రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షుడు దాకారపు కృష్ణ అధ్యక్షతన ఆదివారం స్థానిక రోటరీ కమ్యూనిటీ హాలులో కొయ్యలగూడెం జంగారెడ్డిగూడెం రోటరీ క్లబ్‌ల సంయుక్త సమావేశం జరిగింది. రోటరీ జిల్లా గవర్నర్ దత్త మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం క్లబ్ అధ్యక్షుడుదాకారపు కృష్ణ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అన్ని రంగాల్లో ఆదర్శంగా నిలుస్తోందని అభినందించారు. సమావేశంలో జంగారెడ్డిగూడెం కార్యదర్శి ఊడా రాంగోపాల్, కొయ్యలగూడెం అధ్యక్షుడు శిశివెల సుబ్రహ్మణ్యం, అసిస్టెంట్ గవర్నర్ మద్దు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. నూతనంగా మారం స్మామాట్, బవిరిశెట్టి తిలక్ పిన్స్‌ను అలంకరించారు. ఈ సందర్భంగా రావూరి దత్తాను సత్కరించారు.

# లక్కవరం ఎస్సై ప్రసాద్ బదిలీ

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌లోని జ ంగారెడ్డిగూడెం లక్కవరం పోలీస్ స్టేషన్ ఎస్సై కంచర్ల ప్రసాద్‌ను శనివారం రాత్రికి రాత్రే జిల్లా ఎస్పీ రాహుల్ దేవ్ శర్మ ఆకస్మికంగా బదిలీ చేశారు. ఈయనను వీఆర్‌కు పంపించారు. ఈయన స్థానంలో ప్రస్తుతం వీఆర్‌లో ఉన్న దుర్గామల్లేశ్వరరావును లక్కవరం ఎస్సైగా నియమించారు. ఇదిలా ఉ ండగా లక్కవరం ఎస్సై ప్రసాద్ గత ఏడాది జనవరి 8న బాధ్యతలు స్వీకరించారు. రెండేళ్ళు పూర్తి కాకుండానే 21 నెలలకే బదిలీ కావడం చర్చనీయాంశంగా మారింది. జంగారెడ్డిగూడెం పోలీస్ సబ్ డివిజన్‌లో పనిచేస్తున్న మరో పోలీస్‌స్టేషన్ ఎస్సై త్వరలోనే బదిలీ కానున్నట్టు సమాచారం.

# 22న ఆయిల్ పామ్ రైతుల సమావేశం

జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : నవభారత్ పామాయిల్ ఫ్యాక్టరీ జోన్ పరిధిలోని ఆయిల్ పామ్ రైతు సంఘు ఈ సమావేశం ఈ నెల 22వ తేదిన టి.నర్సాపురంలో నిర్వహించనున్నామని నవభారత్ ఆయిల్ పామ్ రైతుల సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఆచంట సూర్యనారాయణ, గడ్డమణుగు సత్యనారాయణ ఆదివారం తెలిపారు. తెలంగాణా రాష్ట్రంలో మాదిరిగా ఏ నెల గెలల ధర ఆ నెలలోనే ప్రకటంచాలన్న డిమాండ్‌తో పాటు రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చిస్తామని తెలిపారు. రైతులు విధిగా సమావేవానికి హాజరు కావాలని వారు కోరారు.

# జంగారెడ్డిగూడెంలో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం



జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక 15వ వార్డులో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పట్టణాధ్యక్షుడురావూరి కృష్ణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ సభ్యులకు అందిస్తున్న సహాయ సహకారాలను గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు నాయుడుశ్రీను, అల్లూరి రామకృష్ణ, మిడతా పెంటయ్య, నెక్కంటి హర్షవర్ధన్, నాయుడు పవన్, వార్డు గౌరవాధ్యక్షుడు రాగోలు లక్ష్మి తదితర పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికురాలు లక్ష్మిని పరామర్శించిన చైర్‌పర్సన్




జంగారెడ్డిగూడెం–ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మున్సిపాల్టీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న లక్ష్మి స్థానిక 9వ వార్డులో విధులు నిర్వర్తిస్తుండగా పాము కాటుకు గురైంది. చికిత్స నిమిత్తం ఆమె స్థానిక ప్రభుత్వాసుపత్రిలో చేరింది. జంగారెడ్డిగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన నాగలక్ష్మి, వైసీపీ సీనియర్ నాయకులు బత్తిన చిన్న ఆదివారం ఆసుపత్రికి వెళ్ళి ఆమెను పరామర్శించారు.

# ఇదేమి పరిపాలన? ఇవేమీ రహదారులు? జనసేన నాయకురాలు చెట్టే సుభాషిణి



తాళ్ళపూడి అక్టోబర్ 16(ప్రభాతవార్త):రాష్ట్రంలో అభివృద్ధి ఊసులేని, అసమర్ధ , అరాచక పరిపాలన సాగుతోందని జనసేన పార్టీ కొవ్వూరు నియోజకవర్గం ఇంచార్జ్ సుభాషిని చెట్టే పేర్కొన్నారు. ఆమె తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం గ్రామానికి విచ్చేసి ఆ పార్టీకి చెందిన నాయకులను కలిశారు. స్థానిక పరిస్థితులను తెలుసుకొని గ్రామంలో పర్యటించారు. ఆర్ అండ్ బి రోడ్ల దుస్థితి చూస్తే చాలు , ఏమాత్రం అభివృద్ధి లేని పరిస్థితి కనబడుతోందని ఆమె ఆరోపించారు. కొవ్వూరు నియోజకవర్గం లో మంత్రి ఉన్నప్పటికీ అభివృద్ధి విషయంలో ఏమాత్రం చొరవ చూపకపోవడం దారుణమని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో తమ పార్టీ నాయకుడు పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పార్టీ విజయం సాధించేలా కార్యకర్తలంతా కృషి చేయాలని పేర్కొన్నారు. సమస్యల పై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. తైలం బాబ్జి, తైలం పోసారావు, బుద్దాల గాంధీ తదితరులు ఆమెతోపాటు గ్రామంలో పర్యటించారు.

# ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చిన శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారు



నిడదవోలు అక్టోబర్ 16 (ప్రభాతవార్త) తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయమునందు అమ్మవారిని ప్రత్యేక అలంకరణలో భక్తులు దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు అప్పారావు శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాక. కృష్ణ తూర్పు విశాఖ జిల్లాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆదివారం ఆలయంలో దర్శనం ద్వారా రూ.36,340 ప్రసాదాల అమ్మకం ద్వారా రూ.35,425 పూజా టిక్కెట్ల ద్వారా రూ.77,920 నిత్య అన్నదాన పథకం ద్వారా రూ 10,673 మొత్తం రూ.1,60,358 ఆదాయంగా లభించినట్ల ఫౌండర్ అండ్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రామసుబ్బరాయ శాస్త్రి కార్యనిర్వహణాధికారి బల్ల నీలకంఠం తెలిపారు.

# వైకాపా నాయకులపై జన సైనికుల దాడి ఆటవికం



కొయ్యలగూడెం, అక్టోబర్ -16, ప్రభాతవార్త: వైఎస్ఆర్సిపి అధినేతలపై జనసైనికులు దాడి చేయడం అమానుషం అని ఏలూరు జిల్లా గౌడ సంఘం వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ చిటికెన శ్రీనివాస్ పేర్కొన్నారు. టీటీడీ చైర్మన్ సుబ్బారెడ్డి తో సహా మంత్రులు జోగి రమేష్, రోజాలపై జనసైనికులు పథకం ప్రకారమే హత్య చేయడానికి ప్రయత్నించారని అన్నారు. సకాలంలో పోలీసులు అడ్డుకోకపోతే ముగ్గురికి ప్రాణాపాయ పరిస్థితి కలిగి ఉండేది అన్నారు. చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ఇద్దరు ఒకటే అన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటూ స్థానికులను ఒకప్పుడు రెచ్చగొట్టిన పవన్ కళ్యాణ్ ఇప్పుడు చంద్రబాబు నాయుడుకి వంత పాడుతున్నారని, అమరావతి ప్యాకేజీ పవన్ కళ్యాణ్ కి ముట్టడం వల్లే ప్లేటు ఫిరాయించి ఉత్తరాంధ్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకులు కాసగాని గోకలే, బీసీ చైతన్య సంక్షేమ సంఘం అధ్యక్షులు వెలగల దుర్గారావు, కట్ట రాము, కట్టా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## 18న గడప గడపకూ మన ప్రభుత్వం.. వైస్సార్సీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ

రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త : 18 తేదీ మంగళవారం దూసరపాము పంచాయితీ ఎర్రంపాడు, సుబ్బంపాడు గ్రామాల్లో జరిగే గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వస్తున్నారని మండల వైస్సార్సీపీ కన్వీనర్, సొసైటీ చైర్మన్ సింగిరెడ్డి రామకృష్ణ తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని రామకృష్ణ కోరుతున్నారు..

## ప్రభుత్వ గృహాలబ్దిదారులకు అవగాహన సభలు..హౌసింగ్ ఏ ఈ చలపతి

రాజవొమ్మంగి, అక్టోబరు 16, ప్రభాతవార్త : రాజవొమ్మంగి మండలంలో ప్రభుత్వ పథకంలో గృహాలు మంజూరు అయిన లబ్దిదారులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు హౌసింగ్ ఏ. ఈ చలపతి తెలిపారు. ప్రతీ రోజం తా సచివాలయాల వద్ద సదస్సు అవగాహన సభలు జరుగుతాయని ఏ. ఈ అన్నారు. 17తేదీన, లోదొడ్డి, వాతంగి, చికిలింత, వంచంగి, మారేడుబాక,19న దూసరపాము, తంటికొండ, జడ్డంగి, అమినాబాద్, గడుఓకుర్తి, చేరుకుంపాలెం, 20 తేదీన లబ్బర్తి, లాగరాయి, కింద్ర, కిర్రాబు, కొండపల్లి, శరభవరం, బడదనాంపల్లి, 21 తేదీన రాజవొమ్మంగిల్లో కార్యక్రమాలు జరుగుతాయని లబ్దిదాలందరూ హాజరు కావాలన్నారు.. పంచాయతీలు వారిగా లబ్ధిదారులు వివరాలు ఏ. ఈ. తెలిపారు. అమినాబాద్..2, బడదనాంపల్లి..12 మంది, చేరుకుంపాలెం.18మంది, చికిలింత..6, దూసరపాము..10మంది, గడుఓకుర్తి..09 మంది, జడ్డంగి..15, కింద్ర..05, కిర్రాబు..09, కొండపల్లి..4, లబ్బర్తి..11మంది, లాగరాయి..5, లోదొడ్డి..17 మంది, మారేడుబాక..21 మంది, రాజవొమ్మంగి..21మంది, శరభవరం..05, తంటికొండ..27 మంది, వంచంగి..16మంది, వాతంగి..20 మందికి కలిపి మండలంలో 240 మందికి ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయని హౌసింగ్ ఏ. ఈ చలపతి తెలిపారు..

## అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



ఎటపాక: అక్టోబర్ 16 (ప్రభాత వార్త ): మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామపంచాయితీ కన్నాపురం గ్రామంలో ఇటీవల జూన్ నెలలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇళ్ళు కాలిపోయి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన ఇర్పా వెంకయ్య కుటుంబానికి వసుధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తమవంతు సహకారాన్ని అందజేసి దాతృత్వం చాటుకున్నారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి పది వేల రూపాయలు చెక్కు ను వసుధ ఫౌండేషన్ యాజమాన్యం రామకృష్ణ రాజు, శ్రీనివాస్ రాజు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోవడం చాలా దురదృష్టకరమని పేర్కొన్నారు. వసుధ ఫౌండేషన్ ద్వారా వారి కుటుంబానికి తమ వంతుగా సహాయం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన శ్రీనివాసరాజు,వెంకన్న రాజు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల వాడపల్లి వెంకన్న బ్రహ్మోత్సవాలు



ఆత్రేయపురం, అక్టోబర్ 16( ప్రభాతవార్త) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి పదవ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా మూడవరోజు ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దంపతులు చే జగత్ కళ్యాణం నిమిత్తం శ్రీదేవి భూదేవిలతో స్వామివారి కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండు వ గా నిర్వహించారు. రాత్రి కోదండ రాముని అలంకరణలో మేళ తాళాలతో వైభవంగా హనుమద్వాహన సేవ నిర్వహించారు. ఉదయం ఆలయ అర్చకులు వేద పండితుల బృందం సభ్యులు రాష్ట్ర ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి దంపతుల చేత విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము, పంచామృత మండపారాధన, మహాస్నపనం, ప్రధాన హోమములు చేయించారు. అలాగే దంపతుల సమక్షంలో శ్రీనివాసుని కల్యాణోత్సవం భక్త జన రంజకంగా జరిగింది. నీరాజన మంత్ర పుష్పములు తీర్థ ప్రసాదములు వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని మొత్తంగా రంగురంగుల సహజ సిద్ధమైన పూలతో అలంకరించి భక్తుల ప్రశంసలు పొందారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు ల పర్యవేక్షణలో బ్రహ్మోత్సవాలు ఆద్యంతం భక్త జన రంజికంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్ఆర్సీపీ నేత మేడపాటి శ్రీనివాసరెడ్డి ( ఎమ్మెస్సార్ ), వాడపల్లి సర్పంచ్ పోతురాజు బాబురావు దంపతులు, ఎంపీటీసీ సభ్యులు ఏపుగంటి వీర రాఘవులు, ఆలయ పర్యవేక్షకులు ఎం రాధాకృష్ణ, శ్రీదేవి, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పి సురేష్ రాజు, మన్యం భాను, మెర్ల వెంకటేశ్వరరావు, రెడ్డి చంటి రవిదేవి, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, ఆలయ అర్చకులు సిబ్బంది బ్రహ్మోత్సవాల నిర్వహణకు సహాయ సహకారాలు అందించారు. అలాగే రావులపాలెం సిఐ రజిని కుమార్ ఆధ్వర్యంలో ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ పోలీస్ సిబ్బంది వాడపల్లిలో ట్రాఫిక్ ను నియంత్రించి, ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.

## జనసైనికులను అడ్డుకోవడం ఎవరితరమూకాదు..

### విశాఖలో అక్రమంగా అరెస్ట్ చేసిన జనసైనికులను భేషరతుగా విడుదల చేయాలి..



అంబాజీపేట, అక్టోబర్ 16, ప్రభాతవార్త: జనసేనాని పవన్ కళ్యాన్ అడుగుజాడల్లో క్రమశిక్షణగల సైనికుల్లా నడుచుకుంటున్నామని, క్రమశిక్షణను చేతకానితనంగా భావించి జనసైనికులను ఇబ్బందులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని, జనసైనికులను అడ్డుకోవడం ఎవరితరమూ కాదని ఉమ్మడి తూర్పుగోదావరిజిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. విశాఖలో పవన్ కళ్యాణ్ పర్యటను అడ్డుకుని, అర్ధరాత్రి సమయంలో అక్రమంగా చేపట్టిన జనసైనికుల అరెస్ట్ లకు నిరసనగా అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో జనసైనికులు ఆదివారం సాయంత్రం నిరసన చేపట్టి, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జనసేన పార్టీ ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన 'జనవాణి' కార్యక్రమంలో పాల్గొంనేందుకు శనివారం సాయంత్రం విశాఖకు వచ్చిన పవన్ కళ్యాణ్ ను అడ్డుకోవడం వైసీపీ ప్రభుత్వం దుష్టనీతిని తెలియజేస్తుందన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను "జనవాణి" కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రజల ద్వారా తెలుసుకుని, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్రంలోని 13 జిల్లాలో పర్యటిస్తున్నరన్నారు. దీనిలో భాగంగా శనివారం విశాఖకు పవన్ కళ్యాణ్ వచ్చారని తెలిపారు. విశాఖకు వచ్చిన పవన్ కళ్యాణ్ ను ఎయిర్పోర్ట్ లోనే గంటల తరబడి అడ్డుకుని, ఎయిర్పోర్ట్ నుండి పవన్ కళ్యాణ్ వెళ్ళే దారిని చీకటిమయం ( స్ట్రీట్ లైట్లు వెలగకుండా) చేసి అడుగడునా ఆంక్షలు విధించడం శోచనీయమన్నారు. వైసీపీ ప్రభుత్వం కావాలనే తమ మంత్రులను ఇబ్బందులకు గురి చేసారని, పోలీస్ విధులకు ఆటంకం కలిగించారని జనసైనికులపై అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి సమయంలో అరెస్టు చేయడం దారుణమన్నారు. "జనవాణి" కార్యక్రమాన్ని నిర్వహించకుండా జనసేనాని పవన్ కళ్యాణ్ ను విశాఖ నావాటెల్ హొటల్లో నిర్బంధించిన వైసిపి ప్రభుత్వం తన కుటిలనీతిని ప్రదర్శిస్తుందని వెంకటేశ్వరరావు విమర్శించారు. విశాఖలో అక్రమంగా అరెస్టు చేసిన జనసైనికులను బేషరతుగా విడుదల చేయాలని, పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి... అంటూ నినాదాలు చేశారు. అరాచక పాలన సాగుతున్న ఏపీలో వైసిపి ప్రభుత్వం చేస్తున్న అవినీతిని, అక్రమాలను నిలదీసే సత్తా ఉన్న నాయకుడు పవన్ కళ్యానేనని, "జనవాణి" కార్యక్రమాన్ని అడ్డుకోవడం వైసీపీ ప్రభుత్వం చేస్తున్న పెద్ద తప్పిదమని జనసేన మండల శాఖ అధ్యక్షుడు దొమ్మేటి సాయి కృష్ణ అన్నారు. ఈ కార్యక్రమంలో మట్టపర్తి సోమేశ్వరరావు,అరిగెల సూరిబాబు, దిగుమర్తి చిట్టిబాబు, తొత్తరమూడి హృదయ కృష్ణ, మైపాల తాతాజీ, పితాని రామకృష్ణ, కొప్పినీడి సాయి సూర్య, చింతపల్లి సీతారాం,క్రాప దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతల ఆరోపణలు అవాస్తవం, ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గడ్డం సుధ ఆవేదన.



ఆత్రేయపురం, అక్టోబర్ 16( ప్రభాతవార్త ) : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మండల కేంద్రమైన ఆత్రేయపురం గ్రామ సర్పంచ్ గడ్డం సుధ అధికార పార్టీ నేతల ఆరోపణలను అవాస్తవమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె ఆదివారం ఆత్రేయపురంలో విలేకరులతో మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు సొంత ప్రయోజనాల కోసం గ్రామపంచాయతీ నిధులను వినియోగించుకోవడాన్ని అడ్డుకుంటున్నట్టు తెలిపారు. గ్రామ సచివాలయ భవనాన్ని గత మూడు సంవత్సరాల కాలంలో నిర్మించకపోవడం పట్ల ఆమె నిరసన వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీలో మెజారిటీ సభ్యులు అండతో సర్పంచి విధులకు ఆటంకం కలిగించడం, దళిత మహిళల తనను కించపరచడం, కార్యదర్శి అండతో తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. సర్పంచ్ గా తాను తీర్మానం పెట్టిన పనులను అడ్డుకోవడం పట్ల జిల్లా కలెక్టర్ హిమాన్స్ శుక్ల కు ఫిర్యాదు చేయగా తగు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మొత్తం వ్యవహారాలపై జిల్లా కలెక్టర్ సమగ్రమైన విచారణ నిర్వహించాలని ఆత్రేయపురం సర్పంచ్ గడ్డం సుధ మరియు నలుగురు వార్డు సభ్యులు కోరారు.

## ప్రభుత్వంపై వ్యతిరేకతతోనే టిడిపిలోకి చేరికలు

### -మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



గండేపల్లి అక్టోబర్ 15,(ప్రభాతవార్త): రాష్ట్ర ప్రభుత్వంపై వ్యతిరేకత తోనే పార్టీ టిడిపి పార్టీ లోనికి చేరుతున్నారని జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. మండల కేంద్రమైన గండేపల్లి లో గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలోను, రామయ్య పాలెంలో కోన పైడియ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలోను, యల్లమిల్లి కి చెందిన సిఎం,మాదిరెడ్డి కృష్ణ ఆధ్వర్యంలోను పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి నెహ్రూ పార్టీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కోర్పు లచ్చయ్య దొర, పోతుల మోహన్ రావు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, యర్రంశెట్టి బాబ్జి, దిద్ది చిన్నశ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి మందుగుండు సామాగ్రి అక్రమ నిల్వలపై దాడులు



అల్లవరం, అక్టోబర్ 16, (ప్రభాతవార్త)బీ ఎటువంటి అనుమతులు లేకుండా జనావాసాల మధ్య దీపావళి మందుగుండు తయారీ సామాగ్రి, మందుగుండు నిల్వలు ఉన్నాయన్న సమాచారంతో అల్లవరం ఎస్సై శ్రీనునాయక్ ఆధ్వర్యంలో పోలీసులు దాడులు నిర్వహించారు. బోడసకుర్రు గ్రామంలోని జెక్కా వీరభద్రరరావుకు చెందిన ఇంటిలో సుమారు రూ. 5. 57 లక్షల విలువ చేసే దీపావళి మందులు తయారు చేసేందుకు వినియోగించే ముడిసరుకులు, కొన్ని దీపావళి మందులను స్వాదీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎస్పీ సుధీర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అమలాపురం డీఎస్పీ వై. మాధవరెడ్డి, రూరల్ సీఐ వీరబాబుల సారధ్యంలో ఈదాడులు చేసినటు ఎస్సై శ్రీనునాయక్ వెల్లడించారు. అక్రమంగా నిల్వ ఉంచిన సరుకును స్వాధీనం చేసుకుని వీరభద్ర రావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## వరద బాదితులకు కొత్తగూడెం వికాస తరంగిణి బృంధం చేయుత



వి. ఆర్. పురం, అక్టోబర్, 16 ప్రభాతవార్త : మండలంలోని శ్రీరామగిరి గ్రామంలో ఆదివారం తెలంగాణా రాష్ట్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కొత్తగూడెం పట్టణానికి చెందిన వికాస తరంగిణి వారు గోదావరి వరద బాదితులకు దుస్తులు, నిత్యవసరుకుల కిట్లు వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ జనరల్ మేనేజర్ కె భసవయ్య, ఈ ఓ సత్యనారాయణ, వికాస తరంగిణి అధ్యక్షులు నాగేశ్వరరావు, టిటిడి రామాదేవి, కమల, మోహన్ రావు, కల్పన, గీత, సత్యనారాయణ, రాజ్యలక్ష్మి, వికాస తరంగిణి బృందం, శ్రీరామగిరి దేవస్థానం ప్రధాన అర్చకులు సౌమిత్రీ పురుషోత్తం చార్యులు, రుక్మిణి తదితరులు, వరద బాధితులు పాల్గొన్నారు.

## అకాల వర్షం కారణంగా అతలాకుతలమైన గ్రామాలు



కోరుకొండ అక్టోబర్ 16(ప్రభాతవార్త) కోరుకొండ మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాల్లో వరద నీరు రోడ్ల పైన,వీధులలోనూ, పొంగి పొర్లాడుతుంది. గ్రామాలలో రోడ్డు ప్రక్కన నిర్మించిన డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేని కారణంగా డ్రైనేజీ నుండి వెళ్లవలసిన మురికి నీరు వరద నీరుతో కలిసి రోడ్లపైకి ఎక్కి విళయతాండం చేస్తుంది. ఇదిలా ఉండగా ఏజెన్సీ ప్రాంతమైన గంగవరం మండలం సూరంపాలెం ప్రాజెక్ట్ నుండి అదనపు నీటిని స్పిల్ వే ద్వారా వదలడంతో ఆ నీరు శ్రీరంగపట్నంబురద నీటితోకాలువ ఉప్పొంగి రోడ్లపై ప్రవహిస్తుంది. గతంలో ఈ బురద కాలువ ఉప్పొంగి పలుమార్లు శ్రీరంగపట్నం గ్రామంలో నీటిలో కొట్టుకు పోయిన సంగతులు ఎన్నో ఉన్నాయి. దాంతో వరద నీరు ఎక్కడ కాలువలకు గండ్లు వేస్తాదో అన్న భయంతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు. అలాగే మునగాల గ్రామంలో వీధుల్లోనూ, కోరుకొండ నుండి గోకవరం వెళ్లేజాతీయ రహదారిపై నా, కోరుకొండ నుండి గాదరాడ వెళ్లే ఆర్ అండ్ బిరోడ్ల పైన, ఎక్కడికక్కడ రోడ్లు చెరువులను తలపిస్తున్నాయి. దీనిపై సంబంధిత పంచాయతీ అధికారులు స్పందించి కోరుకొండ మండల ప్రధాన కేంద్రంలో కొండ వెనుక భాగం ఫిలింనగర్లో వరద నీరు పోయే విధంగా పంచాయతీ కార్యదర్శి రమేష్ బాబు ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. అలాగే మునగాల గ్రామంలో వీధుల్లో నీరు నిల్వ ఉండడంతో జెసిబి సహాయంతో పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్ ఆధ్వర్యంలో నీరు పోయే విధంగా చేయించి సమస్యను పరిష్కరించారు. అలాగే కోరుకొండ నుండి గోకవరం వెళ్లే జాతీయ రహదారి రోడ్డుపై గుంతలు ఏర్పడి గండ్లు కొట్టడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురవుతున్నారు. రోడ్డుపై నుండి ప్రవహిస్తున్న నీటిని నిలుపుదల చేయడానికి మట్టి గడ్డను అడ్డు వేయడంతో రోడ్డు కానుకుని ఉన్న పంట పొలాలు పూర్తిగా నీటి మునిగాయి. రైతులు లోగో దివ్వమంటూ ఆ నీరు పోయేందుకు జెసిపి సహాయంతో వేరే దారి మళ్ళించారు. దీని కారణంగా వాహనాలు నిలిచిపోయి కొన్న గంటలసేపు ట్రాఫిక్ అంతరాయం కలుగుతుంది. దాంతో ప్రయాణికులు నానా అగచాట్లు పడుతున్నారు.దీనిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని మరమ్మతులు వెంటనే చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## వెంకన్న బాబు పాట గురువులకు సన్మానం



శంఖవరం అక్టోబర్ 16 ప్రభాతవార్త : యాదవుల సాంప్రదాయ కళ అయిన వెంకన్నబాబు పాట గురువులను సత్కరించడం జరిగింది శంకవరం మండలం సీతంపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం ఈ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదయ శాఖ ఈ.వోల సంఘ వర్కింగ్ ప్రెసిడెంట్ చందక ధారబాబు వెంకన్న బాబు పాట గురువులైన బారా బాబురావు (తొండంగి) గొర్ల కొండబాబు( ఏ కొత్తపల్లి) వారి బృంద సభ్యులు సమక్షంలో సత్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవుల ఆచార సాంప్రదాయాలను కలలను ప్రోత్సహించాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టామని భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపట్టిన న్నామని దొరబాబు తెలిపారు వెంకన్న బాబు పాట యొక్క సామాగ్రి అయిన తప్పెటగుళ్ళు, మొవ్వలు, జంకులు, మరియు వేషధారణ సామాగ్రి కు ఆర్ధిక సహాయం కూడా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సభ్యులు పాల్గొన్నారు

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps